




# విజయభాను





విశాఖపట్నం, శుక్రవారం 27-12-2019 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 43 సంచిక : 94 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## ఆకాశంలో అద్భుతం



హైదరాబాద్: ఆకాశంలో అద్భుతం ఆవిష్కృతమైంది. సుమారు పది సంవత్సరాల తర్వాత పూర్తి స్థాయి సూర్యగ్రహణం ఆకాశంలో కనువిందు చేసింది. ఉదయం 8.15 నిమిషాలకు ప్రారంభమైన ఈ సుందర ఘట్టం దాదాపు 2 గంటల పాటు సాగింది. అరుదుగా సంభవించే ఘట్టాన్ని వీక్షించేందుకు తెలుగు రాష్ట్రాల్లోని విద్యార్థులు, చిన్నారులు, పెద్దలు ఆసక్తి చూపారు . రోడ్లపైకి వచ్చి సూర్య గ్రహణాన్ని ఆసక్తిగా తిలకించారు . అరుదైన సూర్యగ్రహణం ముగిసిన అనంతరం తెలుగు రాష్టాల్లోని పలు దేవాలయాల్లో సంప్రోక్షణ చర్యలు చేపట్టారు. ఆలయాల శుద్ధి అనంతరం భక్తులను దర్శనానికి అనుమతించనున్నారు . విజయవాడలో ప్రత్యేక ఏర్పాట్లు విజయవాడ ప్రకాశం బ్యారేజీ వద్ద జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సూర్యగ్రహణాన్ని వీక్షించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రత్యేకంగా తయారు చేసిన సోలార్ ఫిల్టర్ ద్వారా విద్యార్థులు ఈ సుందర ఘట్టాన్ని వీక్షించారు . అదే విధంగా విద్యార్థులకు సూర్యగ్రహణ ప్రాముఖ్యతను, ఏర్పడేందుకు గల కారణాలను వివరించారు. కర్నూలు కొండారెడ్డి బురుజు వద్ద అల్పాహారం సూర్యగ్రహణం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కర్నూలు నగరంలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు . సోలార్ ఫిల్టర్లు ఉపయోగించి గ్రహణాన్ని ఎలా చూడాలో ప్రజలకు, విద్యార్థులకు తెలియజేశారు. గ్రహణ సమయంలో వచ్చే అతినీలలోహిత కిరణాల వల్ల కంటికి ప్రమాదం ఉన్నందున సోలార్ ఫిల్టర్ ద్వారా వీక్షించవచ్చునని ప్రజలకు తెలియజేశారు. గ్రహణ సమయంలో ఆహారం తీసుకోవద్దు, బయటకు రాకూడదని ఎన్నో అపోహలున్నాయి. వాటిని పోగొట్టేందుకు కొన్ని సంస్థలు అవగాహన సదస్సులు నిర్వహించాయి. ఇందులో భాగంగానే గ్రహణ తరువాయి 2లో..

# విశాఖ అభివృద్ధికి
# భారీ నిధులు మంజూరు

- ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ ప్రకటన ఘన స్వాగతం పలకాలి..
- 24 కిలోమీటర్ల దూరం మానవహారం
- రూ.1290 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన
- ఎంపీ విజయసాయి రెడ్డి వెల్లడి



విశాఖపట్నం: ఈ నెల 28న విశాఖలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటించనున్నారని ఎంపీ విజయసాయిరెడ్డి తెలిపారు. గురువారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విశాఖలో రూ.1290 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సీఎం వైఎస్ జగన్ శంకుస్థాపనలు చేస్తారని వెల్లడించారు. ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ ప్రకటన తర్వాత తొలిసారిగా విశాఖ వస్తున్న సీఎం వైఎస్ జగన్‌కు కృతజ్ఞతగా 24 కిలోమీటర్ల దూరం మానవహారం నిర్వహిస్తామని పేర్కొన్నారు. విశాఖ ఉత్సవ్‌లో సీఎం పాల్గొంటారని చెప్పారు.

గత ఐదు సంవత్సరాలుగా తాను విశాఖలో ఏ ప్రాపర్టీ విషయంలోనూ తాను అధికారుల పై ఒత్తిడి చేయలేదని విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. చట్టం తన పని తాను చేసుకునిపోతుందని.. తన పేరు ఉపయోగించుకుని భూముల సెటిల్‌మెంట్ కోసం ఎవరు వచ్చినా వారిపై క్రిమినల్ కేసులను పెట్టాలని ఆదేశించామన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వంలో విశాఖలో భారీ కుంభకోణం జరిగిందని.. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నేనే ఉద్యమాలు చేశానని చెప్పారు. విశాఖలో తనకు త్రీ బెడ్ రూమ్ ఫ్లాట్ తప్ప తనకు మరో ఆస్తి లేదన్నారు. భవిష్యత్తులో కూడా ఎలాంటి వెంచర్‌లలో భాగస్వామ్యం పొందే ఆలోచన లేదని స్పష్టం చేశారు.

**విశాఖ ఉత్సవ్‌పై సమీక్ష...**

విశాఖ ఉత్సవ్‌పై కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి, పర్యాటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాసరావు సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో కలెక్టర్ వినయ్ చంద్, ఎమ్మెల్యేలు భాగ్యలక్ష్మి, శెట్టి పాల్గుణ, ఎమ్మెల్యే గుడివాడ అమర్నాథ్, ఎమ్మెల్యే అదీప్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

**రాష్ట్రంలో 25 స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు..**

కేవలం విద్య మాత్రమే కాకుండా ఉపాధి తరువాయి 2లో..

### విశాఖ అభివృద్ధికి భారీ నిధులు

- రూ. 394.50 కోట్లతో అభివృద్ధి పనులు
- కైలాసగిరిపై ప్లానిటోరియం
- కాపులుప్పాడలో బయోమైనింగ్ ప్లాంట్
- సిరిపురం జంక్షన్‌లో కమర్షియల్ కాంప్లెక్స్
- బీచ్ రోడ్డులో భూగర్భ పార్కింగ్

అమరావతి : విశాఖను రాజధానిగా ఏర్పాటు చేసే దిశగా తొలి అడుగుపడింది. పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతులిస్తూ.. ఉత్తర్వులు జారీ చేసింది. తరువాయి 2లో..

## దిశ చట్టం అమలుపై సీఎం జగన్ సమీక్ష



తాడేపల్లి: దిశ చట్టం పగడ్బందీ అమలుకు అన్ని చర్యలూ తీసుకోవాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు 13 కోర్టులకు అవసరమైన బడ్జెట్‌ను కూడా వెంటనే కేటాయించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మహిళలు, చిన్నారులపై నేరాలను అదుపు చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ తీసుకువచ్చిన దిశ చట్టం అమలుపై సీఎం జగన్ గురువారం సమీక్ష నిర్వహించారు. మేకతోటి సుచరిత, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీలం సాహ్ని, అడ్వకేట్ జనరల్ శ్రీరాం, డీజీపీ గౌతం సవాంగ్ తదితర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. న్యాయపరంగా, పోలీసు పరంగా ఎలాంటి ఏర్పాట్లు చేయాలన్న విషయాలపై ఆయన అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర పోలీసు విభాగంలో ఉన్న ఫొరెన్సిక్ ల్యాబ్ సామర్థ్యాన్ని నాలుగు రెట్లు పెంచేందుకు నిర్ణయించారు. ఇందులో భాగంగా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ప్రస్తుతం ఉన్న ఫొరెన్సిక్ విభాగాన్ని రెట్టింపు చేయడానికి, మరో రెండు ఫొరెన్సిక్ ల్యాబ్‌లను ఏర్పాటు చేయడానికి సీఎం అంగీకారం తెలిపారు. ఇందుకు అవసరమైన నిధులను కేటాయించాలని సీఎం ఆదేశించారు. ఈ నేపథ్యంలో వైజాగ్, తిరుపతిల్లో కొత్తగా ఫొరెన్సిక్ ల్యాబ్‌లు ఏర్పాటు చేయనున్నారు. అదే విధంగా దిశ చట్టం తరువాయి 2లో..

## విశాఖ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

### పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి శంఖుస్థాపన

### పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు

విశాఖ సిటీ: ఈ నెల 28, 29 తేదీలలో నిర్వహించనున్న విశాఖ ఉత్సవాలను ఎటువంటి సమస్యలు లేకుండా ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస రావు అధికారులకు సూచించారు. గురువారం ఉదయం కలక్టరేట్ సమావేశ మందిరములో మంత్రి, యం.పి. విజయసాయిరెడ్డి, జిల్లా కలక్టరు వి. వినయ్‌చంద్‌లతో కలిసి జిల్లా అధికారులతో విశాఖ ఉత్సవాల ఏర్పాట్లు ముఖ్యమంత్రి పర్యటనలపై సమీక్షా సమావేశము నిర్వహించారు. ఈ సందర్భముగా మంత్రి మాట్లాడుతూ 28వ తేదీన విశాఖ ఉత్సవాల ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి హాజరు కానున్నారని తెలియ



జేశారు. విశాఖ ఉత్సవాలకు జిల్లా వాసులే కాకుండా ఇతర జిల్లాల నుండి కూడా భారీగా ప్రజలురానున్నందున ఎవరికి ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు గావించాలన్నారు. సీటింగు ఏర్పాట్లు, ప్రముఖులకు ఆహ్వానాల పంపిణీ, జిల్లాలో అన్ని ప్రాంతాల నుండి బస్సులను అదనంగా ఏర్పాటు గావించాలన్నారు. వాహనాల పార్కింగుకు తగు ఏర్పాట్లు గావించాలన్నారు. పోలీసు, ఇతర అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలన్నారు. తరువాయి 2లో..

## వికేంద్రీకరణతోనే రాష్ట్రాభివృద్ధి

- విశాఖకు ఎగ్జిక్యూటివ్ కేపిటల్‌ను ఆహ్వానిస్తున్నాము
- అమరావతి రైతులకు చంద్రబాబు క్షమాపణ చెప్పాలి
- జివిఎంసికి కేంద్ర నిధులు రాకుండా చేసింది బాబే
- నగర టీడీపీ అధ్యక్ష పదవికి రెహమాన్ రాజీనామా



విశాఖ సిటీ: రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధి జరగాలంటే వికేంద్రీకరణ జరిగితీరాల్సిందేనని, అన్ని ప్రాంతాల వారూ సమన్వయంగా వికేంద్రీకరణకు ఆహ్వానం పలకాలని, వికేంద్రీకరణతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని నగర టీడీపీ అధ్యక్ష పదవికి రాజీనామా చేసిన రెహమాన్ పేర్కొన్నారు. ఈ విషయమై గురువారం నగరంలోని బుధిల్‌పార్క్ హెూటల్‌లోని ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి సుదీర్ఘ కాలం పాటు సేవలందిస్తూ పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేసినా, చంద్రబాబు నియంతృత్వ ధోరణితో నానాటికీ పార్టీ దిగజారిపోతోందని రెహమాన్ అన్నారు. ఇటువంటి పార్టీలో కొనసాగడం కష్టతరంగా ఉండడం వలన మరియు రాష్ట్ర అభివృద్ధికి తరువాయి 2లో..

## మహిళ స్టేషన్లమరింత బలోపేతం

### హోంశాఖ మంత్రి సుచరిత



అమరావతి : దిశ చట్టం అమలుకు అవసరమైన ఫోరెన్సిక్ ల్యాబరేటరీలకు కోసం రూ. 23 కోట్ల నిధులు మంజూరు చేస్తున్నట్లు హోంశాఖ మంత్రి సుచరిత పేర్కొన్నారు. ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల ఏర్పాటు, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ నియామకం తరువాయి 2లో..

## విశాఖ రాజధానితో ఉత్తరాంధ్ర దశ మారుతుంది

### డిప్యూటీ సీఎం పుష్పశ్రీవాణి



అమరావతి: విశాఖలో పరిపాలన రాజధానితో ఉత్తరాంధ్ర దశ మారబోతుందని డిప్యూటీ సీఎం పుష్పశ్రీవాణి తెలిపారు. ఉత్తరాంధ్ర వెనుకబాటుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ శాశ్వత పరిష్కారం చూపించారని అన్నారు. తరువాయి 2లో..




# భీమిలి నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం

## మంత్రి అవంతీ



భీమునిపట్నం: భీమిలి నియోజక వర్గాన్ని ఆదర్శంగ తీర్చి దిద్దడమే తన లక్ష్యమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల శాఖ మాత్యులు ముత్తంశెట్టి.శ్రీనివాస రావు(అవంతి) పేర్కొన్నారు. గురు వారం తగరపు వలస 1,2,3,5,6,7 వార్డులలో పలు అభివ ృద్ది పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంలో మంత్రి అవంతి శ్రీనివాస రావు మాట్లాడుతూ 2019-20 సంవత్సరంలో 47 పనులకు 7.30 లక్షలు నిధులు మంజూరైనట్లు తెలిపారు. గురు వారం 5 పనులకు 93 లక్షలు. భీమిలి మరియు జీవీఎంసీ తగరపువలస నందు కలిపి 1.33 లక్షలతో పనులు కొనసాగుతున్నాయని ప్రస్తుతం 5 పనులకు 93 లక్షలతో శంకుస్థాపన చేసినట్లు చెప్పారు. ఇంకా 24 అభివ ృద్ధి పనులకు 3.64 లక్షలతో శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు.

అలాగే గ్రామ మరియు వార్డు వాలంటీర్స్ ప్రతి సంక్షేమ పథకం ప్రతీ పేద వానికి అందేటట్లు పని చేయాలని, అలాగే ఆంగ్లం విద్యతో పిల్లలకు నైపుణ్యాలను పెంపొందించడం ప్రజలకు మౌలిక సదుపాయలు కల్పించడంలో ప్రత్యేక ద ృష్టి సాదిస్తానని చెప్పారు.

ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన రెడ్డి అమలు చేయనున్న అమ్మఒడి, పించన్లు, నిరుపేదలకు పక్క గ ృహాలు, వంటి నవరత్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.. పేద ప్రజలు సుఖమే కోరుకుంటూ అంచెలంచెలుగా మద్యపాన నిషేదం చేపట్టారని, ప్రజలు అవినీతి బారినపడకుండా అవినీతి లేని రాష్టంగ తీర్చి దిద్దెందుకు తగు చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.

రాబోయే జి.వి.ఎం.సి ఎన్నికలలో వైసిపిని గెలిపించాలన్నారు.

ఇందుకు కార్యకర్తలు ప్రభుత్వ పథకాలను ప్రజల ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి కమీషనర్ గోవింద రావు, పట్టణ వై.సి.పి.సీనియర్ నాయకులు పెదబాబు, జీరు.వెంకట రెడ్డి, జె ప్రసాద్, ఎస్.కరుణాకర్ రెడ్డి, కె.రమేష్, వి .కొండబాబు, ఎ.నరసింగ రావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సత్యమార్గం బోధించడానికి యేసు తన భుజం పై శిలువ మోశాడు : – ప్రభుత్వ విప్ బూడి




దేవరాపల్లి : అనంతమైన ప్రేమను పంచడానికి యేసు తన శరీరాన్ని రక్తసిక్తం చేసుకున్నాడు సత్యమార్గం బోధించడానికి యేసు తన భుజం పై శిలువ మోసాడు కష్టతరమైన మార్గం వలన అగ్ని కంటే స్వచ్ఛమైనది జీవనం మనిషిని వెలిగించెను అని బోధించాడని ప్రభుత్వ విప్ మాడుగుల నియోజకవర్గం ఎమ్మెల్యే బూడి ముత్యాల నాయుడు అన్నారు. మండలంలోని ఎం అలమండ యేసు క్రీస్తు ప్రార్థన మందిరంలోని క్రిస్మస్ సంబరాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన అదే గ్రామానికి చెందిన వైకాపా నాయకుడు దాడి జగన్ సమకూర్చిన మైక్ సెట్ ను ప్రభుత్వ విప్ చేతుల మీదగా ప్రార్థన మందిరం సభ్యులకు అందజేశారు.

అలాగే ఏ కొత్తపల్లి, కాశీపురం సీయోను ప్రార్థన మందిరం లో డాక్టర్ జి బైటష్, వితంతువులకు వృద్దులకు సుమారు 100 మందికి చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బైటష్ మాట్లాడుతూ, క్రీస్తు నడిచిన దారిలో ఆస్తి అడగలేదు శ్రమను అడిగాడు అలాగే మనిషి ధరించిన బంగారు ఆభరణాలను అడగలేదు కరుణ అడిగాడు నీ మంచి నీ దేహబలమును అడగలేదు కేవలం పొరుగు వారిని ప్రేమించుమన్నాడు, తాత్కాలిక భోగలాలస దుఃఖ హేతువు క్రీస్తు మార్గం నిజ మనిషి మార్గం ప్రతి మానవుని మార్గం అన్నారు. అలాగే క్రీస్తు బోధనలు ఆచరించాలని లోక రక్షకుడైన యేసు ప్రభు దీవెనలు ప్రజలందరూ పైన ఉండాలని ఆయన ప్రార్థన చేశారు. ఈ కార్యక్రమాలను కె.వి.రమణ, పోలిపిరెడ్డి వెంకట రమణ, పాస్టర్ సాల్మన్ రాజ్ బంగారి, తాడి చంటి, నాగభూషణం తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సంప్రోక్షణ అనంతరం సత్యదేవుని సర్వ దర్శనాలు ప్రారంభం



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్య క్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్య నారాయణ స్వామివారి దేవస్థానంలో గురువారం శ్రీ వికారి నామ సంవత్సర మార్గశిర బహుళ అమావాస్య రోజున ఉదయం 11 గంటల నుండి 11-20 ని.ల మధ్యలో సూర్య గ్రహణం సందర్భంగా శ్రీ స్వామివారి ఆలయం బుధవారం రాత్రి 8 గంటలకు ఆలయం నిలుపు దల చేశారు. గురువారం శ్రీ స్వామివారికి సంప్రోక్షణ అనం తరం సర్వ దర్శనములు మధ్యా హ్నం 3 గంటల నుండి సర్వ దర్శనములు ప్రారంభించారు.

## చిన్నజగ్గంపేట గ్రామాన్ని గుమ్ముడుగొండ గ్రామ పంచాయతీలో తీర్మానం



మాట్లాడుతున్న స్పెషల్ ఆఫీసర్ వంశీకృష్ణ

నాతవరం : నాతవరం మండలం గుమ్మిడుగొండ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ వంశీకృష్ణ యాదవ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. నాతవరం మండలం గుమ్మిడు గొండ గ్రామ పంచాయతీల పరిధి శివారు గ్రామం చిక్కుడు పాలెం గ్రామం ఉంది, ఈ గుమ్మిడిగొండ గ్రామ పంచాయతీలో నాతవరం గ్రామ పంచాయతీ శివారు గ్రామమైన చినజగ్గంపేట కలదు. ఈ గ్రామం నాతవరం గ్రామ పంచాయతీకి ఐదు కిలో మీటర్ల దూరంలో ఉంది. గుమ్మిడుగొండ గ్రామ పంచాయతీకి 2.5కిలోల మీటర్ల దూరంలోను కలదు. చిన్నజగ్గంపేట రెవెన్యూ గ్రామంలో గుమ్మిడుగొండ పంచాయతీ పరిధిలో గల 50 కుటుంబాలు ఉన్నాయి. చిన్నజగ్గంపేట గ్రామ ప్రజలు అభ్యర్ధన మేరకు చిన్నజగ్గంపేట గ్రామాన్ని గుమ్ముడుగొండ గ్రామ పంచాయతీలో కలుపుటకు నాతవరం గ్రామ పంచాయతీకి అభ్యంతరం లేదని తీర్మానం ఇచ్చినందుకు సదరు చిన్నజగ్గంపేట గ్రామాన్ని గ్రామ పంచాయతీలో కలుపుటకు గుమ్ముడుగొండ గ్రామ పంచాయతీ ప్రజలకు ఎటువంటి అభ్యంతరం లేదని గ్రామసభలో చర్చించారు.

## సూర్య గ్రహణం పై ప్రజలకు అవగాహన కల్పించిన జెవివి



యానాం : జన విజ్ఞాన వేదిక యానం కమిటీ ఆధ్వర్యంలో ప్రజలు ఆరుబయట ఆనందోత్సాహాలతో సూర్య గ్రహణాన్ని ఆద్యంతం వీక్షించారు. యానాంలో పలుచోట్ల జన విజ్ఞాన వేదిక సూర్యగ్రహణం పై గురువారం అవగాహన కార్యక్రమం చేపట్టారు. మహాత్మా గాంధీ బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ అధికారి కాలే సాయినాథ్ ఈ అవగాహనా కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## ఘనంగా యర్రా జగన్నాథరావు జయంతి




యానాం : మాజీ మేయర్ స్వర్గీయ యర్రా జగన్నాథ రావు జయంతిని పురస్కరించుకొని గురువారం స్థానిక ఫెర్రీ రోడ్డు లోని ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన ప్రాంతీయ పరిపాలన అధికారి శివరాజ్ మీనా ఇతర అధికారులు నాయకులు ఈ సందర్భంగా జగన్నాథ రావు యానాం మేయర్ గా చేసిన సేవలను ఆయన జీవిత చరిత్రను పలువురు కొనియాడారు.

## పాడిరైతుల అభివృద్ధే హెరిటేజ్ డెయిరీ లక్ష్యం

మేనేజర్ కూండ్రపు శేషు



అచ్యుతాపురం : పాడిరైతుల అభివృద్దే లక్ష్యంగా హెరిటేజ్ డెయిరీ పనిచేస్తుందని డెయిరీ మేనేజర్ కూండ్రపు శేషు అన్నారు. గురువారం మండలంలో వెదురువాడ గ్రామంలో హెరిటేజ్ డెయిరీకి పాలు పోసే 29 మంది పాడిరైతులకు రూ . 1 .15 లక్షల బోనస్ ను ఆయన పంపిణి చేశారు . ఈ సందర్భంగా మేనేజర్ కూండ్రపు శేషు మాట్లాడుతూ హెరిటేజ్ డెయిరీ పాడిరైతులకు సంవత్సరానికి రెండు సార్లు బోనస్ అందిస్తుందన్నారు . రైతులకు సబ్సిడీపై దాణా ,ఉచిత భీమా, విద్యార్థులకు ఉపకార వేతనాలు డెయిరీ కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బైరాగారాజు, నరసింహమూర్తి, వరలక్ష్మి, అప్పలనాయుడు తదితరులు ఉన్నారు.

### భీంపోలు పంచాయితీలో గ్రామ సచివాలయం శంకుస్థాపన

అనంతగిరి : అనంతగిరి మండలంలో గల భీంపోలు పంచాయతీలో గురువారం గ్రామ సచివాలయం శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో అనంతగిరి పంచాయతీ రాజ్ ఏఈ మాణిక్యం మాట్లాడుతూ మండలంలో గ్రామ సచివాలయాలు ప్రభుత్వం మంజూరు చేసిందని అందులో భీంపోలు ఒకటని సచివాలయ భవనం వెంటనే కట్టాలని ఆయన తెలిపారు, అనంతగిరి మాజీ మండల అధ్యక్షుడు శోభ వీరభద్ర రాజు కొబ్బరికాయ కొట్టి పని ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో, కార్యదర్శి, రామస్వామి, వీఆర్వో, నందు, స్థానిక నాయకులు ప్రజలు,గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## వికేంద్రీకరణతోనే రాష్టాభివృద్ధి

పాలక ప్రభుత్వం చేస్తున్న వికేంద్రీకరణకు టీడీపీ సభ్యులు అభ్యంతరం చెప్పడం తననెంతగానో కలచివేయడంతోనే టీడీపీ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు రెహమాన్ తెలిపారు. తన నిర్ణయంపై పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు ఏ నిర్ణయం తీసుకున్నా అందుకు తాను భయపడేది లేదని అన్నారు. చంద్రబాబు పాలకవర్గంలో తన కుమారుడు లోకేష్ ప్రవేశించడంతో పార్టీ ఆయన మాటలకే ప్రాముఖ్యనిస్తూ పార్టీ సీనియర్ కేడర్‌ను పక్కనపెడుతుండడం దురదృష్టకరమని బాధపడ్డారు. ఈ దిగజారుడు నిర్ణయాలతో ముఖ్య నాయకులు, కార్యకర్తలు మనస్తాపానికి గురై బయటకు రాకతప్పడం లేదన్నారు. ఎన్నార్సీ బిల్లును వ్యతిరేకించిన ఏపీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి తమ మద్దతు ఎప్పుడూ ఉంటుందని, అందుకు మైనార్టీలంతా ఎప్పుడూ రుణపడి ఉంటారని అన్నారు. సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వ విధానాలపై తీవ్రంగా విమర్శించాలని చంద్రబాబు తనకు చెప్పినట్లు రెహమాన్ పేర్కొన్నారు. ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలు, తీసుకున్న సముచిత నిర్ణయాలతో అభివృద్ధి బాట పడుతున్నపుడు ఎవరైనా ఎలా విమర్శిస్తారని ఎదురు ప్రశ్నించారు. బాబు నియంతృత్వ పోకడలే తన రాజీనామాకు ప్రధాన కారణమని రెహమాన్ పేర్కొన్నారు. విశాఖను రాజధానిగా ప్రకటించాలని ఇదివరకే తాను చంద్రబాబుకు చెప్పినట్లు రెహమాన్ తెలిపారు. ఇన్నాళ్లకు విశాఖను ఎగ్జిక్యూటివ్ కేపిటల్‌గా ప్రకటిస్తున్న జగన్ నిర్ణయానికి తాను హర్షాతిరేకాలు తెలుపుతున్నట్లు సమావేశంలో పేర్కొన్నారు. విశాఖను రాజధానిగా ప్రకటించాలని తాను కోరుతుంటే దానిని వ్యతిరేకించిన చంద్రబాబు మొండివైఖరికి నిరసనగాను, ఎన్నార్సీ బిల్లును వ్యతిరేకిస్తున్న బాబు కుటిల విధానాలకు వ్యతిరేకంగాను విశాఖ టీడీపీ అధ్యక్ష పదవికి తాను రాజీనామా చేస్తున్నట్లు ఈ సమావేశంలో ఎస్ఎ రెహమాన్ స్పష్టం చేశారు.

## విశాఖ అభివృద్ధికి భారీ నిధులు

విశాఖ అభివృద్ధి పనులకు 7 జీవోల ద్వారా రూ.394.50 కోట్ల నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. ఇందులో కైలాసగిరి ప్లానెటోరియం కోసం రూ.37 కోట్లు, కాపులుప్పాడు బయో మైనింగ్ ప్రాసెస్ ప్లాంట్ కోసం రూ.22.50 కోట్లు, సిరిపురం జంక్షన్ లో వాణిజ్య సముదాయం కోసం రూ.80 కోట్లు, నేచురల్ హిస్టరీ పార్క్ కోసం రూ.88 కోట్లు, చుక్కవానిపాలెంలో రహదారి నిర్మాణం కోసం రూ.90 కోట్లు, సమీకృత మ్యూజియం, బీచ్ రోడ్డులో భూగర్భ పార్కింగ్ కోసం రూ.40 కోట్లు, ఐటీ సెజ్ నుంచి బీచ్ రోడ్డు నిర్మాణం కోసం రూ.75 కోట్లను రాష్ట ప్రభుత్వం కేటాయించింది.

## 28న విశాఖకు సీఎం జగన్ రాక

అవకాశాలను కల్పించాలని వైఎస్ జగన్ ప్రభుత్వ లక్ష్యమని రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి అన్నారు. గురువారం విశాఖలో ప్రగతి భారత్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాసరావు, స్కిల్ డెవలప్‌మెంట్ కమిషన్ చైర్మన్ చల్లా మధుసూదన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని మొత్తం 25 ప్రాంతాల్లో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను ఏర్పాటు చేయాలని సీఎం ఆలోచన అని పేర్కొన్నారు. తిరుపతి, విశాఖలో స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్శిటీల ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నామని ఆయన తెలిపారు.

## విశాఖ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

విశాఖపట్నం, ప్రకృతి అందాలు, సముద్ర తీరం పర్యాటకులకు కనువిందు చేస్తాయని, ఇటువంటి ఉత్సవాల నిర్వాహణ నగరాన్ని ఇంకా ఆకర్షణీయంగా కనిపిస్తుందన్నారు. ఉత్సవాలలో సాంస్కృతిక కార్యక్రమాలు, వై.ఎస్.ఆర్. పార్కులో ఫ్లవర్ షో ఏర్పాటు గావించడం జరుగుతుందన్నారు. విశాఖ ఉత్సవాల వలన విశాఖపట్నం విశిష్టత పెంచడానికి అంతా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి 3 జిల్లాల నుండి ప్రజాప్రతినిధుల, అధికారులు హాజరు అవుతారని వారికి ఆహ్వాన పత్రాలు అందజేయాలన్నారు. రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రాక సందర్భముగా ఏర్పాట్లు ఘనంగా ఉండాలన్నారు. ముఖ్యమంత్రి 28వ తేదీన కైలాసగిరి , వై.ఎస్.ఆర్.పార్కులలో కోట్లాది రుపాయలు విలువగల పలు అభివృద్ధి సంక్షేమ పథకాలకు శంఖుస్థాపన గావిస్తారని తెలిపారు. ఈ సందర్భముగా రూట్ ప్లాన్, బందోబస్తు ఏర్పాట్లు విషయమై నగర పోలీసు కమిషనరు ఆర్.కె. మీనాతో చర్చించారు. జిల్లా కలక్టరు వి.వినయ్ చంద్ విశాఖ ఉత్సవాల సందర్భముగా ఏర్పాట్లను వివరించారు.

ఈ సమావేశంలో విశాఖపట్నం, యం.పి. యం.వి.వి. సత్యనారాయణ, అనకాపల్లి యం.పి. బీశెట్టి వెంకట సత్యవతి, వి.యం.ఆర్.డి.ఎ. ఛైర్మన్ ద్రోణరాజు శ్రీనివాసరావు, యం.ఎల్.ఎ.లు తిప్పల నాగిరెడ్డి, చెట్టి ఫాల్గుణ, కొట్టగుల్లి భాగ్యలక్ష్మీ, గుడివాడ అమర్ నాథ్ , గొల్ల బాబురావు జి.వి.యం.సి. కమిషనరు జి. సృజన, వి.యం.ఆర్.డి.ఎ. కమిషనరు కోటేశ్వరరావు, జాయింట్ కలక్టరు వేణుగోపాల్ రెడ్డి, డి.ఆర్.ఒ. యం. శ్రీదేవి, పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## దిశ చట్టం అమలుపై సీఎం జగన్ సమీక్ష

అమలులో భాగంగా ప్రతీ కోర్టుకు సుమారు రూ. 2 కోట్లు అవసరం అవుతుందని అధికారులు పేర్కొనడంతో.. ఈ మేరకు వారం రోజుల్లోగా అవసరమైన డబ్బును డిపాజిట్ చేయాలని అధికారులను ఆదేశించారు.

నోటిఫికేషన్ జారీ చేయండి...

ఫోరెన్సిక్ ల్యాబ్‌లలో 176 పోస్టులను భర్తీ చేయాల్సి ఉందని డీజీపీ గౌతం సవాంగ్ సీఎం జగన్ దృష్టికి తీసుకురాగా... జనవరి 1న నోటిఫికేషన్ జారీచేయాలని సీఎం ఆదేశించారు. అదే విధంగా జిల్లాల్లో ఉన్న మహిళా పోలీస్ స్టేషన్లను అప్‌గ్రేడ్ చేయడానికి ప్రతిపాదనలు చేయగా ఆయన సానుకూలంగా స్పందించారు. దిశ చట్టం అమలుకు ఏం కావాలన్నా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని 18 మహిళా పోలీస్ స్టేషన్లలో 1 డీఎస్పీ, ముగ్గురు ఎస్సైలను, నలుగురు సహాయక సిబ్బందిని ఏర్పాటు చేయాలంటూ డీజీపీ ప్రతిపాదించగా... సీఎం వెంటనే అంగీకారం తెలిపారు.

అదే విధంగా ఈ పోలీస్ స్టేషన్లలో మౌలిక సదుపాయలు, ఇతర్రతా అవసరాల కోసం నిధుల మంజూరుకు అంగీకరించారు. ఈ సందర్భంగా... 13 పబ్లిక్ ప్రాసిక్యూటర్ల నియామకాన్ని వీలైనంత త్వరలో పూర్తిచేయాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. ప్రతి జిల్లాలో ఉన్న వన్ స్టాప్ సెంటర్లను మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు. వన్‌స్టాప్ సెంటర్లలో ఇప్పుడున్న సిబ్బందితో పాటు ఒక మహిళా ఎస్ఐని నియమించడానికి సీఎం అంగీకారం తెలిపారు.

## ఆకాశంలో అద్భుతం

సమయంలో నగరంలోని కొండారెడ్డి బురుజు వద్ద అల్పాహారాన్ని ఏర్పాటు చేసి తినాలని ప్రజలను ప్రోత్సహించారు . జగిత్యాలలో రాహు కేతు పూజలు కేతుగ్రస్త సూర్య గ్రహణాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోగల అయ్యప్ప గుట్టపై ఉన్న రాహుకేతు సహిత నవనాగు ఆలయంలో సామూహిక రాహుకేతు నివారణ పూజలు నిర్వహించారు . ఆలయ ప్రధాన అర్చకులు పాలేపు రామకృష్ణ శర్మ ఆధ్వర్యంలో ఈ పూజలు నిర్వహించారు . కాలసర్పదోషం నివారణ కోసం ఈ ఆలయంలో ప్రతిపటా ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. గ్రహణం రోజు దేశవ్యాప్తంగా అన్ని దేవాలయాలు మూసివేసి ఉంటే ఇక్కడ మాత్రం ప్రత్యేక పూజలు నిర్వహించటం విశేషం. గ్రహణం రోజు భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని రాహుకేతు పూజలు నిర్వహించారు.

## మహిళ స్టేషన్లుమరింత బలోపేతం

చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. మహిళలు చిన్నారులపై నేరాలను అదుపు చేసేందుకు ఏపీ ప్రభుత్వం తీసుకు వచ్చిన దిశ చట్టం అమలుపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హోం మంత్రి మేకతోటి సుచరిత, డీజీపీ గౌతం సవాంగ్, పోలీసు ఉన్నతాధికారులు హాజరయ్యారు. అనంతరం మంత్రి సుచరిత మాట్లాడుతూ.. మూడు ఫోరెన్సిక్ ల్యాబ్‌ల ఏర్పాటుకు 176 మంది సిబ్బంది నియామకం కోసం త్వరలో నోటిఫికేషన్ విడుదల చేయనున్నామన్నారు. అదే విధంగా మహిళ స్టేషన్లను మరింతగా బలోపేతం చేస్తామని, సత్వర న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రెండు నెలల్లో నిర్మాణాలు, సదుపాయాలకు పూర్తి నిధులు మంజూరు చేస్తామన్నారు. దిశ చట్టం ద్వారా సీఎం జగన్ ఒక అన్నలా మహిళలకు భరోసా కల్పించారని అన్నారు. దిశ చట్టం పర్యవేక్షణకు ప్రత్యేకంగా ఐపీఎస్ అధికారిని నియమిస్తున్నామన్నారు. దిశ చట్టాన్ని చట్టసభల్లో ఆమోదించిన తరువాత రాష్ట్రపతికి పంపించామని, అక్కడి నుంచి ఆమోదం రాగానే అమలు చేస్తామన్నారు. దిశ చట్టం అమలుపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, క్యాబినెట్ సమావేశం రేపు జరుగుతుందన్నారు. రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రైతులు ఆందోళన విరమించాలని కోరుతున్నామన్నారు. అన్ని ప్రాంతాలను అభివృద్ధిచేయాలన్నదే ప్రభుత్వం లక్ష్యమని పేర్కొన్నారు.

## విశాఖ రాజధానితో ఉత్తరాంధ్ర దశ మారుతుంది

సచివాలయంలో గురువారం మంత్రి మాట్లాడుతూ.. అభివృద్ధి వికేంద్రీకరణను అన్ని ప్రాంతాల ప్రజలు స్వాగతిస్తున్నారని, చంద్రబాబు వైఖరి ఉత్తరాంధ్రకు తీరని ద్రోహం చేసేలా ఉందని విమర్శించారు. విశాఖ నుంచి పరిపాలన చేస్తే ప్రపంచ దేశాల నుంచి పెట్టుబడులు వస్తాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో భవిష్యత్తులో వేర్పాటు ఉద్యమాలు రాకుండా సీఎం జగన్ విజన్‌తో ఆలోచించారని, జీఎన్ రావు కమిటీ నివేదికను అందరూ ఆహ్వానించాలని సూచించారు.

# సంప్రోక్షణ అనంతరం తెరచుకున్న ఆలయాలు



చోడవరం: సంపూర్ణ సూర్యగ్రహణం సందర్భంగా బుధవారం రాత్రి మూతపడిన ఆలయాలు గురువారం మధ్యాహ్నం 12 గంటలకు గ్రహణం ముగిసిన అనంతరం తెరచుకున్నాయి. స్థానిక స్వయంభూ విఘ్నేశ్వరస్వామి ఆలయంతో పాటు, స్వయంభూ గౌరీశ్వరస్వామి ఆలయం, కోపరేటివ్ కోలనీలో గల ఆపదహర శ్రీనివాస క్షేత్రం, కేశవస్వామి ఆలయాలలో సంప్రోక్షణ నిర్వహించి అనంతరం విశేష పూజలు నిర్వహించారు.సాయంత్రం 4 గంటల నుంచి భక్తులకు దర్శనం కల్పించినట్లు స్వయంభూ విఘ్నేశ్వరస్వామి ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచిలి గణేష్ తెలిపారు.

## అమలాపురంలో స్పెషల్ క్యాంపు కార్యక్రమం

అమలాపురం: అమలాపురం డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు స్పెషల్ క్యాంపులో భాగంగా ముమ్మిడివరం మండలం అనాతవరం సచివాలయం సెక్రటరీ వి రాంబాబు ఆధ్వర్యంలో స్పెషల్ క్యాంపును ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్రజలకు ప్లాస్టిక్ రహిత సమాజం ఏర్పరచాలని సూచించారు. గ్రామ సెక్రటరీ వి రాంబాబు మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించాలని, తద్వారా పరిశుభ్రమైన వాతావరణం ఉంటుందన్నారు. అనంతరం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జివిఎస్ నాయుడు మాట్లాడుతూ ప్రజలకు ప్లాస్టిక్ రహిత కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం వజ్రకుమార్, గ్రామ పెద్దలు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల నిరసన

## కమిషనర్ ఫోర్ట్‌కో వద్దకు వెళ్ళి వినతిపత్రం సమర్పణ



విశాఖ సిటీః మున్సిపల్ పారిశుధ్య కార్మికుల 885 జీవో ప్రకారం 50% ఏరియర్స్, మరియు ప్రభుత్వం ప్రకటించిన హెల్త్ అలవెన్స్ 6వేల రూ॥లు మరియు 333జీవో ప్రకారం ఏరియర్స్ చెల్లించాలని 72వ వార్డులో ఉన్న పారిశుధ్య కార్మికులు కమీషనర్ ఫోర్ట్-కో వద్దకు వెళ్ళి గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ ధర్నాను ఉద్దేశించి ఎ.పి మున్సిపల్ ఫెడరేషన్ గౌ॥అధ్యక్షులు పి.వెంకటరెడ్డి మాట్లాడుతూ పారిసుధ్య కార్మికులకు రావలసిన 885జీవో ప్రకారం 50% ఏరియర్స్ 6వేల రూ॥లు మరియు జగన్ ప్రభుత్వం ప్రకటించిన హెల్త్ అలవెన్స్ 6వేల రూ॥లను ఆగస్టు 15 నుండి పూర్తిగా అమలు చేసి,ఈ పారిశుధ్య కార్మికులకు వెంటనే ఇవ్వాలని లేని ఎడల 4వ తేదీ నుండి జరిగే స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఏ పారిశుధ్య కార్మికుడు పనిచేయడని 4వ తేదీ నుండి నిర్వధిక సమ్మెకు వెళ్తామన్నారు. అలాగే పారిసుధ్య విభాగంలో విధులు నిర్వహిస్తూ మరణించిన లేదా అనారోగ్యం పాలైనా మరియు లాంగ్ ఆబ్సెంట్స్ పేర్లు వెంటనే మార్పులు చెయ్యాలని, అలాగే ఈ కార్మికులకు ఐడెంటీ బాడ్జి, చెప్పులు, వారానికి ఒక పూర్తిరోజు శెలవు, 9 జాతీయ శెలవులు, 15 రోజులు క్యాజువల్ లీవులను వెంటనే అమలు చెయ్యాలని మరియు పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కారం చెయ్యాలని తెలియజేశారు.

జివిఎంసి అధికారులు అడిషినల్ కమీషనర్ రమణి, ఎడిసి-3 సన్యాసిరావు ఈ ధర్నా వద్దకు వచ్చి పారిశుధ్య కార్మికుల ఏరియర్స్ 6వేల రూ॥లు, హెల్త్ అలవెన్స్ 6వేల రూ॥లను ఏరియర్స్‌తో సహా ఇస్తామని హామీ ఇచ్చారు. అలాగే 4వ తేదీకల్లా ఏరియర్స్ చెల్లించకపోతే సమ్మెలోకి వెళ్తామని కమీషనర్‌గారికి సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ప్రధాన కార్యదర్శి ఎం.వి.ప్రసాదరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ టి.నూకరాజు, కార్యదర్శి సీరా రమణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యు.రాజు, ఎం.ఈశ్వరరావు, జె.ఆర్.నాయుడు, జి.అప్పారావు, కుమారి, పి.అప్పలరాజు, బి.రత్నం, విజయ, కన్నతల్లి, గణేష్, ఆర్.శ్రీను, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీపీఐ 95వ వ్యవస్థాపక దినోత్సవం



చోడవరంః పట్టణంలోని ఆర్.టీ.సీ కార్యాలయం ప్రధాన రహదారి వద్ద భారత కమ్యూనిష్టు పార్టీ 95వ వ్యవస్థాపక దినోత్సవం గురువారం ఘనంగా జరిగింది. సి.పి.ఐ, జిల్లా సమితి సభ్యులు రెడ్డిపల్లి అప్పల రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కిల్లి లక్ష్మయ్య, మహిళా నాయకురాలు ఇమంది కొండమ్మ పాల్గొని జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రెడ్డిపల్లి అప్పలరాజు మాట్లాడుతూ బడుగు బలహీన పక్షాన, కార్మిక, కర్షకుల పక్షాన నిరంతరాయంగా పోరాడుతున్న పార్టీ సి.పి.ఐ అని అన్నారు. కార్మిక, కర్షకుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేమాల నరసింగరావు, ఆబోతుల శ్రీనివాసరావు, బొబ్బిలి శంకర్‌రావు,బండారు అర్జునరావు, కిల్లి గణేష్ లచ్చి రెడ్డి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల భూముల్లో రహస్య సర్వే నిలిపివేయాలి

## సిపిఎం డిమాండ్

విశాఖ సిటీః జిల్లాలో పేదల సాగులోవున్న భూముల్లో రహస్య సర్వే చేయడంపై సిపిఎం అభ్యంతరం తెలుపుతుంది. సాగులోనున్న హక్కుదారులకు తెలియజేయకుండా సర్వే చేసి, పేదల నుంచి భూములు బలవంతంగా లాక్కోవాలన్న ప్రభుత్వ ప్రయత్నాలను నిలుపుదల చేయాలి. గ్రామ సభలు నిర్వహించకుండా భూములను సాగుచేసుకుంటున్న పేదలు, రైతులకు తెలియజేకుండా సర్వేలు చేయడం సరైనదికాదు. గతంలో చంద్రబాబు భూ సమీకరణ పేరుతో పేద రైతుల భూములు లాక్కోవాలని ప్రయత్నించగా, ఇప్పుడు జగన్ ప్రభుత్వం రహస్య సర్వేచేసి లాక్కోవాలని ప్రయత్నిస్తోంది.

ట్రై జంక్షన్ ప్రాంతంలో నంగినారపాడు, గంగవరం, పెదముసిడివాడ, కె.కోటపాడు మండలం కొరువాడలో డి పట్టా భూములను రహస్యంగా సర్వే చేయడంతో పేదరైతులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. దేవరాపల్లి రెవెన్యూ సర్వే నెంబర్ 20లో 16 ఎకరాల్లో రైతుల సాగులో ఉన్న భూములను లాక్కోవాలని ప్రయత్నిస్తున్నారు. బుచ్చెయ్యపేట మండలం కొయిలాపల్లి, చోడవరం మండలం బిన్నవోలు, గౌరీపట్నం గ్రామాల పేదలు మూడు దశాబ్ధాలుగా గౌరీపట్నం వద్దవున్న 60 ఎకరాల లోవ భూములను సాగుచేసుకుటుంటున్నారు.ఆ సాగు భూములల్లోకి పేదలు వెళ్ళకుండా రెవెన్యూ అధికారులు అడ్డుకోవడంతో తమ భూములుపోతాయని భయపడుతున్నారు. పేదల సాగు భూముల్లో నిర్వహిస్తున్న సర్వేను తక్షణమే నిలిపివేయాలని సిపిఎం డిమాండ్ చేస్తోంది.

# సూర్యగ్రహణాన్ని ఎటువంటి భయం లేకుండా వీక్షించవచ్చు

## -జనవిజ్ఞాన వేదిక



గాజువాక: సూర్యగ్రహణాన్ని ఎటువంటి భయం లేకుండా వీక్షించవచ్చునని, వీక్షించడం వలన ఎటువంటి అపచారం జరగదని స్వామివిద్యానికేతన్ ప్రిన్సిపాల్ పాలూరు లక్ష్మణస్వామి స్పష్టం చేసారు. గురువారం గాజువాక హైస్కూల్‌రోడ్డు జిల్లాపరిషత్ ఎదురుగాఉన్న గౌరీ సేవా సంఘం వద్ద గాజువాక స్వామివిద్యానికేతన్ , జనవిజ్ఞానవేదిక ఆద్వర్యంలో నిర్వహించిన సూర్యగ్రహణ వీక్షణ కార్యక్రమానికి పలువురు పాల్గొన్నారు. వీక్షించేందుకు వీలుగా ప్రతీ ఒక్కరికీ కళ్ళద్దాలను ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా గాజువాక స్వామి విద్యానికేతన్ ప్రిన్సిపాల్ పాలూరు లక్ష్మణస్వామి మాట్లాడుతూ కళ్ళద్దాల ద్వారా ఎటువంటి భయం లేకుండా సూర్యగ్రహణాన్ని వీక్షించవచ్చునని అని తెలిపారు. పౌర హక్కుల సంఘం అధ్యక్షుడు టి.రామమూర్తి మాట్లాడుతూ సూర్యుని చుట్టూ భూమి పరిభ్రమిస్తున్నప్పుడు మద్యలో చంద్రుడు అడ్డు తగలడంవలన ఈ సూర్యగ్రహణం ఏర్పడుతుందన్నారు. ఇది ఒక సైన్స్ అని అన్నారు. సూర్యగ్రహణం వీక్షించడం వలన అపచారం జరుగుతుందనే మూఢనమ్మకం ప్రజలలో వుందని, ఇది అపోహామాత్రమేనని, ఈ అపోహలను ప్రజలు విడనాడాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌరీ సేవాసంఘం కార్యదర్శి వెంకటరావు, అనంతరావు, స్వామి విద్యానికేతన్ కరస్పాండెంట్ పాలూరుదేవి, పాఠశాల ఉపాద్యాయరాలు ఎం.దివ్య, టి.సూర్యకుమారి, రూప, సరళ, విద్యార్థుల తల్లిదండ్రులు, వివిధ జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆర్కిటెక్ట్స్‌సారధ్యంలో విశాఖలో ఆర్కిటెక్చర్ & ఇంటీరియర్ సామగ్రి ప్రదర్శన





విశాఖ సిటీ: గత 16 సంవత్సరాలుగా బిల్డింగ్ మెటీరియల్ (భవన నిర్మాణ సామగ్రి) ప్రదర్శనను నిర్వహిస్తున్నట్లు ఐ.ఐ.ఎ , విశాఖపట్నం సెంటర్ నిర్వాహకులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ నందు ఆర్కిటెక్చర్ మరియు ఇంటీరియర్స్ సంబంధిత సామగ్రి కొరకు ప్రత్యేకమైన అతిపెద్ద ఎక్స్ పో ఎగ్జిబిషన్. ఐ.ఐ.ఎ విశాఖపట్నం సెంటర్ వారు ఈ ఏడాది పైచెప్పిన వార్షిక ప్రదర్శన తోపాటు ఆంధ్రప్రదేశ్ ఆర్కిటెక్ట్ సమావేశం కూడ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఆర్కిటెక్ట్ అందరిని ఒకే వేదిక పైకి తీసుకు రావటం వాటికి సంబంధించిన వివిధ అంశాలు మరియు సాంకేతిక పరంగా ఇటీవల కాలంలో వచ్చిన అభివృద్ది పరిణామాలు ఉద్దేశపూర్వకంగా చర్చించటం ఈ సదస్సు లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. రాష్ట్ర విభజన అనంతరం ఈ రకమైన కార్యక్రమం నిర్వహించటం ఇదే ప్రధమం.

ఈ కార్యక్రమాన్ని అంతర్జాతీయ ప్రమాణాలు స్థాయికి తీసుకువెళ్లాలని మేము నిర్ణయించామన్నారు. 2016-2017లలో అలా నిర్వహించుటలో చాల వరకు విజయం సాధించినట్లు తెలిపారు. ఈ ఏడాది ఈ ఉత్సవ నిర్వహణకు నోవాటెల్, విశాఖపట్నం వేదిక కానున్నది.

ఈ ఉత్సవానికి 84 స్టాల్స్ మరియు సుమారు 35 పైగా ప్రదర్శకులు పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవం / ప్రదర్శన నిర్వహణకు నిర్ణయించిన తేదీలు : 27, 28 మరియు 29 తేదీలుగా పేర్కొన్నారు.. విశాఖపట్నం పురజనులకు భవన నిర్మాణ సామగ్రి నందలి తాజా పోకడలను పరిచయం చేయాలని మరియు సామగ్రి నాణ్యత మరియు ప్రమాణాలు పట్ల వారికి సరియైన అవగాహన కల్పించాలని భావిస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం జరిగే మూడు రోజులలోను ఆర్కిటెక్చర్ మరియు ఇంటీరియర్ డిజైన్ యొక్క వివిధ అంశాలు పైన ఉచిత కౌన్సెలింగ్ కూడ ఐ.ఐ.ఎ విశాఖపట్నం సెంటర్ ఏర్పాటుచేస్తున్నదన్నారు. ఆర్కిటెక్చర్ విద్య దిశగా అవగాహన పెంపొందించుటకు విశాఖపట్నం నగరంలోని మూడు ఆర్కిటెక్చర్ కాలేజీల విద్యార్థుల పనితనం ప్రదర్శన కూడ ఈ ఉత్సవంలో చేర్చటం జరిగినది.

ఈ కార్యక్రమంలో చైర్మన్ ఏ.ఎస్.ఎల్.ఎన్. శాస్త్రి, హానర్‌బుల్ సెక్రటరీ ఎమ్.వి. సునీల్ కుమార్, కాన్ఫరెన్స్ చైర్మన్ పి.భీమేష్, మెంబర్ రాంజి వూటాడ తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు సియం రిలీఫ్‌పండు పంపిణీ



గాజువాక: వ్యాధులతో బాధపడుతూ వైద్యం చేయించుకునే స్థోమత లేని నిరుపేదలకు సి.యం.రిలీఫ్ ఫండు ఒక వరమని గాజువాక ఎమ్మెల్యే తిప్పలనాగిరెడ్డి అన్నారు. గురువారం జీవీయంసీ 61వ వార్డు లో నివసిస్తున్న కోన రత్నకుమారికి రూ.2లక్షలు, కొట్టేటి మణికి రూ. 30వేలును మెరుగైన వైద్యం చేయించుకోవడానికి సి.యం.రిలీఫ్ ఫండును ఎమ్మెల్యే నాగిరెడ్డి చేతులుమీదుగా అందజేసారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే నాగిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలందరూ సంపూర్ణఆరోగ్యంతో జీవించాలని సి.యం.జగన్మోహన్‌రెడ్డి లక్ష్యంఅని అన్నారు. బాధితులు రెండునెలల క్రితం ఆపరేషన్ జరిగిందని, అయితే నిరుపేదలు కావడంతో వైద్యం చేసుకోలేని పరిస్థితి ఉన్నందున మెరుగైన వైద్యంకోసం తన దృష్టికి తీసుకొచ్చారని దీంతో సి.యం.రిలీఫ్ ఫండు విడుదలకు కృషి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నేతలు భూపతిరాజు సుజాత, మళ్ళ బాపునాయుడు, రాజాన రామారావు, రాజాన వెంకటరరావు, లావణ్య, హేమ సుశీల చీకటికమల్ తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 8న జరగబోయే సమ్మెలో కార్మికులంతా పాల్గొనాలి

భీమునిపట్నం: కేంద్ర ప్రభుత్వ కార్మిక,ఉద్యోగ,ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ 2020 జనవరి 8న దేశవ్యాప్త జనరల్ సమ్మెకు సిఐటియు తోపాటు 11 కేంద్ర ట్రేడ్ యూనియన్ల పిలుపు మేరకు కార్మికులంతా సమ్మెలో పాల్గొనాలని సిఐటియు డివిజన్ నాయకులు ఆర్.ఎస్. ఎన్ మూర్తి తెలిపారు. సిఐటియు కార్యాలయంలో కార్మికుల తో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని , కార్మికుల నిజవేతనాలు పడిపోయి జీవనప్రమాణాలు దిగిజారిపోయాయని అన్నారు. అనేకచోట్ల కనీస వేతనాలు కూడా అమలులో లేవని తెలిపారు. కార్మికులకు వర్తించే చట్టబద్ధమైన సౌకర్యాలు పి.ఎఫ్,ఇ.ఎస్.ఐ,గ్రాట్యుటీ,బోనస్, సెలవులు ,ప్రమాదాలకు నష్టపరిహారం, సమాన వేతనం చట్టాలేవీ అమలు జరగడం లేదని అన్నారు.

అసంఘటిత రంగంలో చాలా మంది కి ఫెన్షన్ లేదని చెప్పారు. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు,ప్రభుత్వ రంగ సంస్థల వాటాల అమ్మకం పేరుతో ప్రభుత్వ రంగాన్ని నాశనం చేసి సహజ వనరులను, జాతి సంపదను విదేశీ, స్వదేశీ పెట్టుబడుదారులకు ధారాదత్తం చేస్తున్నాయనీ తెలిపారు.దీనివలన ఆర్థక, సార్వభౌమత్వానికి తీవ్ర ముప్పు వాటిల్లుతుందని చెప్పారు.ఈ విధానాలను మార్చుకోమని కేంద్ర ప్రభుత్వంపై కార్మిక సంఘాలు ఒత్తిడి తేవడం లో భాగంగా ఈ సమ్మె చేస్తున్నట్లు తెలిపారు.

# స్వఛ్ఛభారత్‌తో ఆరోగ్యవంతమైన సమాజం



సింథియా/ములగాడ: స్వచ్ఛభారత్ కార్యక్రమం వలన ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.యస్. భాగ్యలక్ష్మి అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో జీవీయంసీ 48వ వార్డులో నిర్వహిస్తున్న ప్రత్యేక సేవా శిభిరాలలో గురువారం స్వచ్ఛ సర్వేక్షన్-2019 అనే అంశం పై ఆమె ప్రసంగిస్తూ పరిశుభ్రమైన నగరాలకు స్వచ్ఛసర్వేక్షన్ అవార్డు ఇస్తారని 2019లో 4237నగరాలు, పట్టణాలలో సర్వే జరిపి స్వచ్ఛనగరాలను ఎంపిక చేస్తారని, ప్రపంచంలోనే ఇది అతి పెద్ద సర్వే అని అన్నారు. విశాఖకు అత్యుత్తమ ర్యాంక్ రావడానికి జాతీయ సేవా పథక కార్యకర్తలు కృషి చేయ్యాలని సూచించారు. అనంతరం ఇండస్ట్రీయల్ కాలనీలో జాతీయ సేవా పథక కార్యకర్తలు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిసరాల శుభ్రతపై ఇంటింటికి అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. సాయంత్రం ఇందిరా కాలనీలో రంగవల్లికల పోటీలను నిర్వహించారు. జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.యస్.భాగ్యలక్ష్మి పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధికారులు వై.అనసూయాదేవి, అంజలీదేవి, నదియా, సంధ్యారాణి, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# విజయశ్రీ ఆర్గానిక్ ఫార్మా కంపెనీలో ప్రమాదంపై సమగ్ర విచారణ జరపాలి

## మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలి. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి: సీపీఎం



పరవాడ: పరవాడ జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మాసిటీలో ఈ రోజు విజయశ్రీ ఆర్గానిక్ కంపెనీలో జరిగిన విషవాయువులు వెలువడిన ప్రమాదంలో 9 గురు కార్మికులు తీవ్ర అస్వస్థతకు గురై వీరిలో సిహెచ్.శ్రీధర్ (32) మృతిచెందాడు. మరో ఇద్దరు పి.చంద్రశేఖర్, పి. అప్పారావులు చావుబ్రతుకులు మధ్య కొట్టిమిట్టాడుతున్నారు. మృతిని కుటుంబానికి రూ.30లక్షల పరిహారం, కుటుంబంలో ఒకరికి శాశ్వత ఉద్యోగం, క్షతగ్రాతులకు మెరుగైన వైద్యసేవలందించి వారి కుటుంబాలను ఆదుకోవాలని సిపిఎం విశాఖ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తోంది.

విజయశ్రీ ఫార్మా కంపెనీ కెమికల్స్ వద్ద ఉన్న కార్మికులకు విషవాయువల నుండి రక్షణగా ఇవ్వాల్సిన భద్రతా పరికరాలు ఇవ్వకపోవడంతో ఈ ప్రమాదం జరిగింది. యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా ఒకరు మృతిచెందడం, మరో ఇద్దరు కూడా తీవ్ర అనారోగ్యం పాలవడం జరిగింది. దీనికి పూర్తిగా యాజమాన్యమే బాధ్యత వహించాలని, ఈ ప్రమాదం పై సమగ్ర విచారణ జరిపి యాజమాన్యంపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తోంది.

ఈ కంపెనీలో గతంలో కూడా యాజమాన్యం భద్రతా ప్రమాణాలు పాటించకపోవడంతోనే అనేక ప్రమాదాలు జరిగాయి. అయినా యాజమాన్యం సరైన చర్యలు తీసుకోకపోవడం కార్మికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతోంది. ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, కార్మిక శాఖ కూడా వెంటనే స్పందించి విచారణ జరపి యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు తక్షణం విచారణ జరిపి యాజమాన్యంపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

# విజయభాను సంపాదకీయం

## తెరపైకి ఎన్పీఆర్

జాతీయ పౌర పట్టిక, పౌరసత్వ సవరణ చట్టాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆందోళనలు కొనసాగుతుండగానే కేంద్ర ప్రభుత్వం జాతీయ జనాభా పట్టిక (ఎన్పీఆర్)కు తెరలేపింది. దీనికిగాను అవసరమైన నిధులను కూడా విడుదల చేసింది. జాతీయ జనాభా పట్టిక రూపకల్పనను వచ్చే ఏడాది ఏప్రిల్‌లో ప్రారంభించి సెప్టెంబర్‌లో ముగిస్తామని ప్రకటించింది. ఇప్పటికే ఎన్‌ఆర్సీ, సీఏఏలపై ప్రతిపక్షాలతో పాటు, దేశవ్యాప్తంగా ప్రజా సమూహాల నుంచి వస్తున్న తీవ్ర నిరసనలు, ఆందోళనల నేపథ్యంలో ఎన్పీఆర్‌కు, ఎన్‌ఆర్సీకి ఎలాంటి సంబంధం లేదని కేంద్రమంత్రులు చెబుతున్నారు. దేశ ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రయోజనాలు అర్హులైన వారందరికీ అందించేందుకే జాతీయ జనాభా పట్టిక అంటున్నా, ఇప్పటికే ఎదురైన అనుభవాల రీత్యా అనేక భయాలు వెన్నాడుతున్నాయి. జాతీయ పౌర పట్టిక సందర్భంగా ఏర్పడిన గందరగోళం, ఒక్క అస్సాం రాష్ట్రంలోనే లక్షలాది మంది పౌరపట్టికలో చోటులేకుండా పోవటం వంటి పరిణామాల నేపథ్యంలో కొత్తగా జాతీయ జనాభా పట్టిక మరెంత ఉత్పాతాన్ని తెస్తుందోనన్న ఆందోళన సర్వ త్రా వ్యక్తమవ్వటం సహజం. దీనికి గతంలో ప్రభుత్వపెద్దలే పదేపదే చెప్పిన మాటలే కారణం. 2024 ఎన్నికల నాటికి దేశవ్యాప్తంగా ఎన్‌ఆర్సీ చేపట్టి తీరుతామని, విదేశీయులను గుర్తించి దేశ సరిహద్దులు దాటిస్తామని చెప్పిన మాటలు ప్రజలెవరూ మర్చిపోలేకపోతున్నారు. దేశంలో ప్రస్తు తం ఉన్న పరిస్థితుల్లో, ఉన్న పరిస్థితిని చక్కదిద్ది, ప్రజల అనుమానాలను, భయాలను తీర్చకుండానే మరో పరీక్ష అన్నట్లుగా కేంద్రం వ్యవహరించటం సముచితం కాదు.

జాతీయ జనాభా పట్టిక (ఎన్పీఆర్) రూపకల్పనలో దేశంలోని సాధారణ నివాసుల వివరాలు సేకరిస్తారు. ఈ నివాసులు భారతీయ పౌరులై ఉండాల్సిన అవసరం లేదు. ఒక ప్రాంతంలో ఆర్నెల్లుగా నివసిస్తున్నవారు, లేదా వచ్చే ఆరు నెలలు, అంతకన్నా ఎక్కువకాలం అక్కడ ఉండదల్చుకున్న ప్రతి ఒక్కరూ ఈ నిర్వచనం పరిధిలోకి వస్తారు. ఇలా దేశంలో నివసిస్తున్నవారెవరైనా ఎన్పీఆర్‌లో నమోదుకు అర్హులు. ఎన్పీఆర్ కోసం పాస్‌పోర్టు, డ్రైవింగ్ లైసెన్స్, ఆధార్‌కా ర్డు, వారి తల్లిదండ్రుల జన్మస్థానం వివరాలు తెలియజేయాలి. అది తప్పనిసరి అని నిబంధనలు చెబుతున్నాయి. ఇవన్నీ గతంలో ఉన్న వాటికన్నా కొత్తగా పెట్టిన నిబంధనలు. అంతక్రితం వ్యక్తి పేరు, జెండర్, తల్లిదండ్రుల పేర్లు, కుటుంబ యజమానితో ఉండే సంబంధం, పుట్టిన తేదీ, జాతీయత, చేస్తున్న వ ృత్తి, చిరునా మా వివరాలు మాత్రమే అడిగేవారు. అయితే ఇప్పుడు 14 అంశాలతో కూడిన ఫారాన్ని పూర్తి చేయాలి. ఒకరకంగా ఆధార్‌కార్డుకు అవసరమైన వివరాలతో పాటు మరికొన్ని విస్త ృతపర్చి మరోసారి జాతీయ జనాభా పట్టిక కోసం సమర్పించాలి. ప్రభుత్వం చెబుతున్న దాని ప్రకారం సంక్షేమ పథకాల లబ్ధి కోసం ఇన్నిసార్లు, పలువిధాలుగా వ్యక్తుల వ్యక్తిగత సమాచార సేకరణ ఎందుకోసం అన్నదే అందిరినీ తొలుస్తున్న ప్రశ్న. దీనికి ప్రభుత్వం దగ్గర సంత ృప్తికరమైన సమాధానం లేదు. కాకుంటే, గతంలో యూపీఏ ప్రభుత్వం 2010లో అమలులోకి తెచ్చిన జాతీ య జనాభా పట్టికనే, ఇప్పుడు నవీకరిస్తున్నామని ప్రభుత్వ పెద్దలు చెబుతుండటం గమనార్హం. చరిత్రలో వివిధ అవసరాల కోసం ప్రజల సంపూర్ణ వివరాలను సేకరించటం ఎప్పటినుంచో ఉన్నది. రాజుల కాలంలో, బ్రిటిష్ వలస పాలన కాలంలో ప్రజలనుంచి పన్నుల వసూలు కోసం నికరమైన లెక్క కోసమే జనాభా గణన చేసినట్లు చరిత్ర చెబుతున్నది. ఆ క్రమంలో మొదటిసారి బ్రిటిష్ హయాంలో 1872లో జనగణన నిర్వహించారు. ఆ లెక్క ప్రకారం ఇప్పుడు చేపడుతున్న జనగణన 16వది అవుతుంది. నివాసుల పూర్తి వివరాలు ఆధారాలతో సహా సేకరించే అవసరం 1999 కార్గిల్ యుద్ధ సమయంలో ఏర్పడింది. కార్గిల్ ప్రాంతంలోకి పాక్ సైనికులు చొరబడి సాధారణ దుస్తుల్లో ఉంటూ దేశంలో విచ్ఛిన్నకర కార్యక్రమాలకు పాల్పడిన దాఖలాలు కనిపించాయి. భారత సైనికులు పాక్ చొరబాటుదారులను ఏరివేస్తూ కార్గిల్ పోరులో విజయం సాధించారు. ఈ నేపథ్యంలో కార్గిల్ ప్రాంతంలో నివసిస్తున్న ప్రతిపౌరుని సంపూర్ణ సమాచారంతో జనా భా పట్టిక అవసరమైంది. ప్రతిపౌరునికి గుర్తింపుకార్డు ఇవ్వాలన్న ఆలోచన వచ్చింది. అప్పటి వాజపేయి ప్రభుత్వం నియమించిన కార్గిల్ సమీక్ష కమిటీ కూడా ఈ సూచన చేసింది. అయితే విదేశీ సరిహద్దు రాష్ట్రాల్లో జనాభా పట్టిక చేపట్టాలన్న ఆలోచన దేశానికంతటికీ విస్తరించాలన్న నిర్ణయానికి దారితీసింది. అందుకోసం 1955 నాటి పౌరసత్వ చట్టాన్ని సవరించి బహుళ ప్రయోజన గుర్తింపు కార్డు (ఎంఎన్‌ఐసీ), జాతీయ జనాభా పట్టిక (ఎన్పీఆర్) ప్రాజెక్టులను చేపట్టారు. ఆ తర్వాతకాలంలో ఇది నత్తనడకన నడిచి, యూపీఏ హయాంలో నందన్ నిలేకని చీఫ్‌గా భారత ప్రత్యేక గుర్తింపు వ్యవస్థ (యూఐడీఏఐ) ఏర్పడి ఆధార్‌కార్డుల జారీ ప్రారంభమైంది. ఇలా కాలానుగుణంగా అనేక సందర్భాల్లో ముందుకువచ్చిన జనాభా పట్టిక రూపకల్పన, కేంద్ర ప్రభుత్వ తాజా నిర్ణయందాకా వచ్చింది.

# అభివృద్ధి రథసారథి సీఎం వైఎస్ జగన్

### 28న ముఖ్యమంత్రి విశాఖ పర్యటనకు తరలిరండి

### శాసన సభాపతి తమ్మినేని సీతారాం, మంత్రి ధర్మాన కృష్ణదాస్



శ్రీకాకుళం: ఆంధ్రప్రదేశ్‌కు విశాఖపట్టణాన్ని రాజధాని చేయడం ద్వారా దశాబ్దాల తరబడి వివక్ష, వెనుకబాటుకు గురైన ఉత్తరాంధ్రకు న్యాయం చేసినట్లు అవుతుందని శాసనసభాపతి తమ్మినేని సీతారాం, రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి ధర్మాన క ృష్ణదాస్ అన్నారు. ఉత్తరాంధ్ర అభివ ృద్ధి రథసారధి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి క ృతజ్ఞతలు తెలుపుకునేందుకు శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం తూర్పు గోదావరి జిల్లాల ప్రజలు సమాయత్తం కావాలని వారు పిలుపునిచ్చారు. శ్రీకాకుళంలో గురువారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథక సమీక్షా సమావేశం ముగిసిన తర్వాత జిల్లాలోని ఎమ్మెల్యేలతో కలిసి వారు ఈ మేరకు నిర్ణయించారు. ముఖ్యమంత్రికి క ృతజ్ఞతలు చెప్పేందుకు జిల్లా నుంచి భారీ ఎత్తున ప్రజలు ఈనెల 28వ తేదీన విశాఖకు తరలి రావాలని వారు కోరారు. విశాఖ ఉత్సవ్ కోసం వస్తున్న ముఖ్యమంత్రికి ఎయిర్పోర్ట్ మొదలు దారి పొడుగునా జనం నీరాజనాలు పలకాలని చెప్పారు. ఒకే చోట అభివ ృద్ధి కంటే వికేంద్రీకరణతో ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని రాష్ట్ర ప్రజలు స్వాగతిస్తున్న విషయాన్ని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. విశాఖలో సచివాలయం, కర్నూలులో హైకోర్టు, అమరావతిలో సీఎం క్యాంపు కార్యాలయం, శాసనసభ ఏర్పాటుతో ఒకే చోట అభివ ృద్ధి కాకుండా అన్ని ప్రాంతాలకు సమన్యాయం దక్కినట్లు అవుతుందని శాసనసభాపతి సీతారాం చెప్పారు. రాష్ట్రంలో ప్రజలంతా ముఖ్యమంత్రి తీసుకోనున్న విప్లవాత్మకమైన నిర్ణయం కోసం ఎదురు చూస్తున్నారని, విశాఖలో సచివాలయం ఏర్పాటు చేస్తే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని అన్ని వర్గాల ప్రజలు స్పష్టంగా చెబుతున్నారని మంత్రి ధర్మాన క ృష్ణదాస్ చెప్పారు. ఇప్పటికే భూములు ఇచ్చిన రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయాన్ని జగన్మోహన్రెడ్డి తీసుకుంటారన్నారు. సమావేశంలో ఎమ్మెల్యేలు కంబాల జోగులు, కళావతి, గొర్లె కిరణ్, డాక్టర్ సీదిరి అప్పలరాజు, రెడ్డి శాంతి, యువ నాయకులు తమ్మినేని చిరంజీవి నాగ్ తదితరులున్నారు.

# నేడు లూయిస్ పాశ్చర్ జయంతి



కుక్కకాటు వల్ల వచ్చే రాబిస్ వ్యాధికి టీకా కనుగొన్న ఫ్రాన్స్‌కు చెందిన రసాయన, జీవ శాస్త్రజ్ఞుడు లూయిస్ పాశ్చర్ 1822 డిసెంబర్ 27 న జన్మించారు. వీరు 1847 లో డాక్టరేట్ డిగ్రీ పొందారు. వీరు ఉపాధ్యాయ వ ృత్తితో పాటు పరిశోధనలు కొనసాగించారు. 1854లో లిల్లి విశ్వవిద్యాలయంలో రసాయనిక శాస్త్ర ప్రొఫెసర్ గా నియమితులై, మద్యపానీయాల తయారిలోని సమస్యల పరిష్కరాల కోసం పరిశోధనలు ప్రారంభించారు. ఈ నాటికి పశ్చరైజేషన్ గా పిలువబడుతున్న విధానాన్ని 1862 ఏప్రిల్ 20 న తొలిసారి పరీక్షించారు. వ్యాధులకు సంబంధించి జెర్మ్ సిద్ధాంతం వీరు ప్రతిపాదించింది కానప్పటికీ, దానిని ప్రయోగాల ద్వారా నిరూపించారు. అంతవరకు ప్రచారంలో ఉన్నట్టు ఫైర్మెంటేషన్ రసాయన నాశనం కానిది, అది సూక్ష్మజీవులు చర్యగా నిరూపించారు. వీరు జెర్మ్ సిద్ధాంతం ఉపయోగించి ఆంత్రాక్స్, క్షయ, మసూచి వ్యాధులకు కారణాలు తెలిపి, వాటి నివారణ టీకాలు తయారు చేశారు. 1885 జులై 6న లూయిస్ పాశ్చర్ రాబిస్ వ్యాధి నిరోధక టీకా మందును విజయవంతంగా ప్రయోగించారు. 1895 సెప్టెంబర్ 28 న వీరు కన్నుమూశారు. ప్రాణాంతకం రాబిస్ వ్యాధి టీకాను విజయవంతంగా ప్రయోగించిన జులై 26 వ తేదీని వీరి గౌరవార్థం ప్రపంచ పెంపుడు జంతువుల దినోత్సవం గా జరుపుతున్నారు.

# నేడు విద్యుత్ సరపరా ఉండని ప్రాంతాలు

మధురవాడ : మహా విశాఖ పీఎంపాలెం విద్యుత్ సబ్ స్టేషను 33/11కెవి పీడర్ సంబంధించిన చెట్టు కొమ్మలు తొలగింపు మరియు మిధిలాపురి ఫీడెర్ ఎబి స్విచ్ మరమ్మత్తులు కారణంగా ఈ రోజు ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం రొండు గంటల వరకు రెవిన్యూ లే అవుట్, ఎంజర్ లేఔట్, ఇండియన్ బుల్స్, ఆర్టీసీ డిపో, పాత మధురవాడ, రిజిస్టర్ కార్యాలయం, షిప్ యార్డ్ లేఔట్, మిధిలాపురి లేఅవుట్ తదితర ప్రాంతాలల్లో జోన్ 3 డివిజినల్ ఇంజనీర్ సింహాచలం నాయుడు ఆదేశాలు మేరకు విధ్యుత్ సరపరా నిలిపి చేయనున్నట్లు వినియోగదారులు సహకరించ వలసినిదిగ అదనపు ఇంజనీర్ డి.నరేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

# బాబు జగ్జీవన్‌రావ్ గురుకుల పాఠశాలలో జ్వరాలు

### విద్యార్థులకు సరిపోని మరుగుదొడ్లు, అసౌకర్యాలు



నర్సీపట్నం : బాబు జగ్జీవన్‌రావ్ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు తరచూ జ్వరాలు వస్తున్నట్లు రోలుగుంట వైద్యాధికారి తెలిపారు. గురువారం ఆమె ప్రత్యేకంగా ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలతో వెళ్లి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడి యోగా చేయాలన్నారు. మరుగుదొడ్లు సరిపోవడం లేదనే విషయాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామన్నారు. మరుగుదొడ్ల వద్ద అత్యధికంగా నీరు నిల్వ ఉండటం దారుణంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చౌదరి, శ్రీరామ్మూర్తి, ఎం.అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# చేయి చేయి కలుపుదాం తడి -పొడి చెత్తను వేరు చేద్దాం



కంచరపాలెం : చేయి చేయి కలుపుదాం తడి -పొడి చెత్తను వేరు చేద్దామనే నినదంతో జీవీఎంసీ 37 వ వార్డు శానిటేషన్ సిబ్బంది గురువారం ఉదయం రాంజీ ఎస్టేట్ తదితర ప్రాంతల్లో అవగహన ర్యాలీ నిర్వహించారు. ఈ మేరకు తడి -పొడి చెత్తను వేరు చేయడం వలన కలిగే ప్రయోజనాలకు స్థానిక ప్రజలకు వివరించారు. ఇంట్లో వినియోగించిన వ్యర్థాలను ఎప్పటి కప్పుడు పారిశుద్య కార్మికులకు విధిగా అందజేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రజలు స్వచందంగా ప్లాస్టిక్ వినయోగం మానుకోవాలని ప్లాస్టిక్ అనే భూతాన్ని తరిమికొట్టాలని కోరారు. వినియోగదారులు ప్లాస్టిక్ ని వినియోగించకుండా జాగ్రత్త వహించాలన్నారు. కార్యక్రమంలో వార్డు సచివాలయం కార్యదర్శులు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పేదలకు దుప్పట్లు పంపిణీ



నాతవరం : పేదలకు సేవ చేయడమే జనసేన సిద్ధాంతమని జనసేన నియోజకవర్గ నాయకులు రాజాన వీరసూర్యచంద్ర అన్నారు. క్రిస్మస్‌ను పురస్కరించుకొని నాతవరం మండలం మాధవనగరం గ్రామంలోని చర్చిలో సూర్యచంద్ర సహాయ సహకారాలతో మంగళ భాస్కర్ గుడివాడ కృష్ణ, బైన మురళి, రమేష్ చేతుల మీదుగా పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు సేవ చేయడమే లక్ష్యంగా జనసేన పార్టీ పని చేస్తుందన్నారు.

అనంతరం జనసేన సిద్ధాంతాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఘనంగా సిపిఐ 95వ వ్యవస్థాపక దినోత్సవం

దేవరాపల్లి: భారత కమ్యూనిస్టు పార్టీ 95వ వార్షికోత్సవం సందర్భంగా గురువారం మండలంలో కొత్త నాగయ్యపేట జంక్షన్ వద్ద సిపిఐ మండల కార్యదర్శి వేమల కన్నబాబు ముఖ్య అతిథిగా పాల్గొని పతాక ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, బ్రిటిష్ కాలం నాటి నుండి 1925 డిసెంబర్ 26న భారత కమ్యూనిస్టు పార్టీ ఎర్ర జెండా ఏర్పడి నాడు స్వతంత్ర స్వగ్రామంలో ప్రధమ పాత్ర పోషిస్తూ అనంతరం దేశవ్యాప్తంగా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే జెండా అని కొనియాడారు. ప్రజాస్వామ్య దేశమని చెబుతూ కేంద్రంలోని బిజెపి మత విద్వేషాలను రెచ్చగొడుతూ ప్రజల మధ్య యువతను భయాందోళనకు గురి చేస్తున్న ప్రభుత్వ విధానాలను ప్రతిఘటిస్తూ పోరాడే జెండా సిపిఐ అని అన్నారు. దేశంలో విభజన ఉద్యమాలను జరుగుతున్న సమయములో మా దేహా నైనా ముక్కల కానిస్తాం కానీ ఈ దేశాన్ని ముక్కలు కానీయం అని చెప్పి పోరాటనటువంటి ఎర్రజెండా అని అన్నారు. తెలంగాణ నైజాం నవాబు నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా భూమి భుక్తి కోసం దొరల ఆగడాలును వ్యతిరేకిస్తూ ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున పోరాటం నడిపిన చరిత్ర సిపిఐ అని అన్నారు. నేడు దేశంలో ప్రజలు కార్మిక వర్గం అనేక సమస్యలతో సతమతమవుతున్నా ప్రభుత్వాలకు చీమ కుట్టినట్లయినా లేదని మండి పడ్డారు .బీజేపీ అధికారంలోకి వస్తే 100రోజుల్లో ధరలు నియంత్రిస్తుందని హామీలు ఇచ్చి ఘోరంగా విఫలమైందని విమర్శించారు.

ప్రజా సమస్యలను పక్కదోవ పట్టించేందుకు కేంద్ర ప్రభుత్వం పౌరసత్వ చట్టాన్ని తీసుకువచ్చి దేశ ప్రజలలో ఆందోళనకు గురి చేస్తున్న ఈ ప్రభుత్వ విధానాలను ప్రతిఘటించాలని పిలుపు నిచ్చారు .ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జనవరి 8న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మె బందు లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మరొక స్వతంత్ర స్వగ్రామం నకు సన్నద్ధం కావాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్. చిరంజీవి, కె.నాగేష్, పవన్, రాజబాబు ,సింహాద్రి అప్పడు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ప్రధమస్థానమే ప్రధాన లక్ష్యం : - కమిషనర్ డా.జి.సృజన

విశాఖపట్నం : స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ప్రదమ స్ఠానం సాధనే ప్రదాన లక్ష్యంగా, రాబోతున్న రాజధానికి ర్యాంకుతో స్వాగతం పలకాలని జివియంసి కమిషనర్ డా.జి.సృజన తెలిపారు.గురువారం జివియంసి సమావేశమందిరంలో స్వచ్ఛ సర్వేక్షణ్ పనులు, ప్రజలకు కల్పించవలసిన అవగాహన కార్యక్రమాలు, విశాఖఉత్సవ్‌లో జివియంసి కల్పించవలసిన సదుపాయాలు, తదితర అంశాలపై వివిధ విభాగాధిపతులు, అధికారులతో జివియంసి కమిషనర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్ కు సిద్ధం కావడానికి కావలసిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, గోడలపై చిత్రాలు, సుందరీకరణ పనులు త్వరగా చేయించాలని, ప్రజా మరియు సామాజిక మరుగుదొడ్లలో కావలసిన సదుపాయాలను పూర్తి స్ఠాయిలో ఏర్పాటు చేయాలన్నారు. నగరంలో స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమం జనవరి 4వ తేది నుండి జరుగుతుందని విస్తృత స్ఠాయిలో ప్రజలకు అవగాహన పరచాలన్నారు. నగరంలో బహిరంగ మల, మూత్ర విసర్జన జరగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. సర్వేక్షణ్‌లో అడిగే 7 ప్రశ్నలపై ప్రజలకు తెలియపరచి సర్వే బృంధానికి సానుకూల సమాధానాలను తెలిపేటట్లుగా అందరిని అవగాహన పరచాలన్నారు. అపరిశుభ్రమైన ప్రదేశాలను గుర్తించి వాటిని పచ్చని ప్రదేశాలుగా మార్చాలన్నారు. అన్ని విద్యాసంస్ధలలోను విద్యార్ధులకు స్వచ్ఛతా యాప్ ద్వారా సమస్యలను పరిష్కరించుకొవచ్చని వారిని చైతన్యపరచాలన్నారు. అన్ని షాపింగ్‌మాల్స్, సినిమాథియేటర్స్, హెూటల్స్ ,రెస్టారెంట్స్ వద్ద స్వచ్ఛ సర్వేక్షణ్ యొక్క స్టాండీలు, హెూర్టింగులు ఏర్పాటు చేయాలన్నారు. ట్రేడ్ లైసెన్సు కలిగిన ప్రతి వ్యాపార దుకాణాల వద్ద ఆయా వ్యాపారస్తులు స్వచ్ఛ సర్వేక్షణ్ ప్రచార బొర్డులు పెట్టేట్లు చేయాలని ప్రధానవైద్యాధికారిని ఆదేశించారు. విశాఖఉత్సవ్‌లో ప్రజలకు కల్పించవలసిన సదుపాయలలో ఎటువంటి లోటు కలుగకుండా సంబంధిత అధికారులు నిత్యం పర్యవేక్షణ చేయాలన్నారు. నగరంలో అభివృద్ధి పనులు శంఖుస్ధాపనలు, ప్రారంభోత్సవాలు మరియు విశాఖ ఉత్సవ్ సంబరాలకు హాజరగుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన మార్గంలో శానిటేషన్, పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలన్నారు. విశాఖ ఉత్సవ్‌లో భాగంగా కైలాసగిరి, సెంట్రల్ పార్కు, బీచ్‌రోడ్లలో జివియంసి తరపున స్వచ్ఛ సర్వేక్షణ్ ప్రచార కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. అన్ని వార్డులలో ఇంటింటి చెత్తవిభజన, సేకరణ, హెూమ్ కంపోస్టింగు, పరిసరాల పరిశుభ్రత మరింత మెరుగుపరచాలని సహాయవైద్యాధికారులను ఆదేశించారు. ముఖ్యంగా విశాఖ ఉత్సవ్ కార్యక్రమాలలో ప్రజలకు అసౌకర్యం లేకుండా అన్ని సదుపాయాలు ఉండేటట్లుగా చూడాలని అదనపు కమిషనర్ డా.వి.సన్యాసిరావు, ప్రధానవైద్యాధికారి డా.కె.ఎస్.ఎల్.జి శాస్త్రి సంబంధిత అధికారులకు కమిషనర్ ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కమిషనర్లు ఏ.వి.రమణి, డా.వి.సన్యాసిరావు, అమృత్ జాయింట్ డైరక్టర్ మరియు ఫైనాన్స్ అడ్వయిజర్ జి.సత్యనారాయణ, ప్రధానవైద్యాధికారి డా.కె.ఎస్.ఎల్.జి శాస్త్రడిసిఆర్ ఎమ్.వి.డి ఫణిరామ్, ఎస్.ఇలు, ఇఇలు, ఏడిహెచ్ ఎమ్ దామోదర్, ఎఎంఓహెచ్‌లు, ఏసిపి రాజేశ్వరరావు, శానిటరీ సూపర్‌వైజర్లు, శానిటర్ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గోన్నారు.



# ఈనెల 28న బాల్యానికి భరోసా పుస్తకావిష్కరణ

### ఛైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డా.గొండు సీతారాం



విశాఖపట్నం : ఈనెల 28న శనివారం ఉదయం 9.30ని॥లకు ద్వారకానగర్‌లోని పౌర గ్రంధాలయంలో బాలలకు శతశాతం ఉపయోగపడే 'బాల్యానికి భరోసా పుస్తకావిష్కరణ సభ వవిధ ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేట్ బాల బాలికల చేతుల మీదుగా ఆవిష్కరణ చేయనున్నామని ఛైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డా.గొండు సీతారాం చెప్పారు. గురువారం మద్దిలపాలెంలోని ఫోరం కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశం న్యూరోసైకియాట్రి విభాగం జిల్లా అధ్యక్షుడు డా.బి.రమేష్‌బాబు నేతృత్వంలో జరిగింది.

ఈ సమావేశంలో బి.శకుంతల, డా.బొడ్డేపల్లి సురేష్, జి.వి.కుమార్, ఎల్లయ్య, సత్యవతి, పి.శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

FINANCE
ఒన్లీ రిటైర్డ్ పెన్షనర్లకు మాత్రమే
రూ. 30వేల నుండి 3 లక్షల వరకు
విశాఖ నుండి విజయవాడ వరకు
మధ్యలో ఎక్కడైనా సరే స్పాట్ ఫైనాన్స్
(with A/c Pay) చేయబడును.
JK అసోసియేషన్ సర్వీసెస్
Govt. Reg. No. 136/2009 (నో బ్రోకర్స్)
93969 99669

WANTED
HIGHER SOCIAL, ENGLISH, MATHS, PET TEACHERS, P.A. TO SCHOOL CHAIRMAN WITH PG & HIGH COMPUTER KNOWLEDGE (MALE OR FEMALE), SUPERVISOR FOR
DAFFODILS SCHOOL, MADHAVADHARA, VUDA COLONY.
Mail: daffodilprincipal@gmail.com
Daffodils
School for a bright future
CELL: 8096262345

2020 డైరీలు, క్యాలెండర్లు హోల్‌సేల్
భారతీయ స్టేషనరీ & బుక్ సెంటర్
పూర్ణామార్కెట్ కార్ పార్కింగ్ ఎదురుగా
విశాఖపట్నం 530001
98499 92338, 2561749,

## పాఠశాలలో సూర్యగ్రహణంపై లైవ్ వీడియో ఆళ్ల వరప్రసాద్



నర్సీపట్నం : సంపూర్ణ సూర్యగ్రహణంపై వేములపూడి మండల పరిషత్ ప్రాథమిక ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆళ్ల వరప్రసాద్ విద్యార్థులకు లైవ్ వీడియోలు చూపించారు. ఏ విధంగా సూర్యగ్రహణం ఏర్పడుతుందనే ప్రత్యక్ష అనుభూతిని విద్యార్థులు పొంది సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సహ ఉపాధ్యాయులు శివకృష్ణ, గణేష్‌లు పాల్గొని ప్రత్యక్ష ప్రసారం చూశారు. విద్యార్థులకు ఇటువంటి సేవలు అందించడం వల్ల స్థానికులు ప్రధానోపాధ్యాయులను ప్రశంసలతో ముంచెత్తున్నారు.

IN THE HONOURABLE COURT OF THE SPECIAL JUDGE S.C. & S.T. CASES AT VISAKHAPATNAM
I.A.836/2018 in O.S.102/2012
Between :
Sri Malladi Samba Siva Sastry
Rep.by its power of attorney holder
Sri B.Radha Krishna Murthy, S/o.late B.V.Ramana ...Petitioner
And
Sri Pilaka Sarveswara Reddi & others ...Respondents
To
5th respondent:
Smt.Pilaka Uma Maheswari, W/o.Sarveswara Reddy, aged about 59 years, residing at D.No.53-17-43/3, Maddilapalem, Visakhapatnam.
Whereas the above petitioner has filed the above I.A. against you and others for the reliefs mentioned therein. Where as it is found to the satisfaction of Honourable Court that you have been evading consistently the receipt of summons in the above proceedings. Hence, the Honourable Court was pleased to direct substitute service of summons to you by way of publication in this newspaper.
Take notice that in the above proceedings you are hereby directed to appear before the Honourable XI Addl. District Judge Court, Visakhapatnam on **03-01-2020 at 10.30 A.M** either in person or through an Advocate failing which the hearing will take place in your absence.
(By order of the Hon'ble Court)
Tatavarthy Law Chambers (TLC)
T.V.S.K. KANAKA RAJU
M.A.S.PRABHA
Advocates
Visakhapatnam.
Ph: 0891-2755164

## సూర్యగ్రహణాన్ని ఆసక్తిగా తిలకించిన ప్రజలు



దేవరాపల్లి : సూర్యగ్రహణాన్ని తిలకించేందుకు ప్రజలు ఉదయం నుంచే పలురకాల సన్ గ్లాస్ లను ఉపయోగించి సూర్యగ్రహణాన్ని చూసేందుకు విద్యార్థులు అటు ప్రజలు ఎంతో ఆసక్తిగా ఖగోళశాస్త్రంలో జరుగు సూర్యగ్రహణాన్ని గురువారం తిలకించేందుకు ఆసక్తి చూపారు. మండలంలోని కొత్త నాగయ్య పేట గ్రామంలో రామాలయం వద్ద కొంతమంది గ్రహణ సమయంలో పాలలో పాల రోకలి ఎటువంటి ఆధారం లేకుండానే గ్రహణ సమయంలో పాల రోకలి పాలలో నిలబడుతుందని నిదర్శనం గ్రహణ సమయంలో వారి చేసి చూపారు. ఈ ద ృశ్యం తిలకించేందుకు గ్రామస్థులంతా తరలి వెళ్లారు. సూర్యగ్రహణాన్ని కొంతమంది ఉపాధ్యాయులు ఖగోళ శాస్త్రం గురించి విద్యార్థులకు తెలియజేశారు. గ్రహణ సమయం అనంతరం దేవాలయాలను శుద్ధి చేసి దేవాలయాలను తెరిచారు.

# పల్లెల్లో మేలుకొలుపు

కోటవురట్ల : మండలంలో ధనుర్మాస మేలు కొలుపు ఘనంగా నిర్వహిస్తున్నారు. సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రోజూ తెల్లవారుజామున ఈ కార్యక్రమం చేపడుతున్నారు. భగవద్గీత పారాయణం, నగర సంకీర్తన చేస్తున్నారు. దీనికి మంచి స్పందన కనిపిస్తోంది. పందూరు, పికె.పల్లి గ్రామాల్లో తెల్లవారుజామున మేలుకొలుపు నిర్వహించారు. ఎస్ఎస్ఎఫ్ మండల ధర్మ ప్రచారక్ నక్కా సత్యనారాయణ మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని అనుసరించాలన్నారు. ధనుర్మాసంలో ప్రత్యేక పూజలు, మేలు కొలుపుతో మంచి జరుగుతుందన్నారు. ప్రతీ గ్రామంలోనూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని పిలుపునిచ్చారు.

## ఫ్రీడమ్ కప్ 2020 ఫైనల్‌కు ఇండియన్ రాబిన్స్ జట్టు

భీమునిపట్నం : స్థానిక ఉడా మినీ స్టేడియం లో అసోసియేషన్ ఆఫ్ భీమిలి క్రికెటర్స్ ఆధ్వర్యంలో జరుగుచున్న ఫ్రీడమ్ కప్ 2020 మొదటి సెమీఫైనల్ లో ఇండియన్ రాబిన్స్ జట్టు గ్లాడియేటర్స్ జట్ల మధ్య జరిగిన పోటీలో ఇండియన్ రాబిన్స్ 20 ఓవర్లు ముగిసే సమయానికి 207 పరుగులు చేయగా గ్లాడియేటర్ జట్టు 200 పరుగులకు ఆలౌటైంది ఇండియన్ రాబిన్స్ ఫైనల్ కు చేరింది ఈ మ్యాచ్ లో అత్యధిక స్కోరు కె.రాజేష్ ఇండియన్ రాబిన్స్ 128 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఫైనల్స్ ఈ నెల 29 న జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

## ఒకటి నుంచి సచివాలయం సేవలు అందుబాటులోకి

**- పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో ఎంపిడిఓ సుబ్బలక్ష్మి**



దేవరాపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సచివాలయం సేవలు జనవరి 1వ తేదీ నుంచి సచివాలయం సేవలు అందుబాటులోకి రానున్నాయని ఎంపీడీఓ సిహెచ్ సుబ్బలక్ష్మి అన్నారు. గురువారం మండల పరిషత్ సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శిల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామ సచివాలయ లకు విద్యుత్, ఇంటర్నెట్ సదుపాయం కలుగజేయాలని నాటినుండి సచివాలయం సేవలు ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శులను ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈ ఓ పి ఆర్ డి ఎం రాధిక, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## కంచుపల్లెల్లో పాలుపోసి రోకలి నిల్చున్న దృశ్యం



కొయ్యూరు : మండలంలో చింతలపూడి పంచాయతీ శింగ రాలపడు గ్రామంలో, కోర్రు జోగి రత్నం ఇంటి ఆవరణలో సూర్య గ్రహణం సందర్భంగా గ్రామస్తులు, గ్రహణం సమయంలో కంచు పళ్లెంలో పాలు పోసి, రోకలిని నిలబెట్టారు. రోకలి గ్రహణం సమయంలో పడిపోకుండా, నిలబడి ఉండడంతో చుట్టుపక్కల గ్రామస్తులు అధిక సంఖ్యలో ఆసక్తికరంగా చూశారు. గ్రహణం వదిలిన వెంటనే రోకలి పట్టు వదిలి పడిపోయింది. గ్రహణం సమయంలో మాత్రమే ఇటువంటివి జరుగుతాయని గ్రామస్తులు తెలిపారు.

## 49 వార్డు చింతలోవలో స్వచ్ఛ భారత్

సింధియా/ములగాడ: బాక్సింగ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పారిశ్రామిక ప్రాంతం 49 వ వార్డు చింతలోవ గ్రామంలో జై భీమ్ బాక్సింగ్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం బాక్సింగ్ క్రీడాకారులు శ్రమదానం చేసి స్వచ్ఛభారత్ ను నిర్వహించారు. జై భీమ్ బాక్సింగ్ క్లబ్ అధ్యక్షులు జి. రామారావు, క్లబ్బు సలహాదారుడు అంబేద్కర్ నేషనల్ అవార్డు గ్రహీత యు. వి. రావు సారథ్యంలో బాక్సింగ్ యువకులు పరిసరాలను శుభ్రం చేసి స్థానికుల మన్ననలను పొందారు.ఈ సందర్భంగా బాక్సింగ్ క్లబ్ అధ్యక్షులు జి. రామారావు మాట్లాడుతూ యువతను క్రమశిక్షణతో బాక్సింగ్ క్రీడలో ఉన్నత శిఖరాలను సాధించే విధంగా, పతకాలు సాధించిన వారికి ఉద్యోగ, ఉపాధి కల్పించేందుకు చేస్తున్న క ృషికి, అందరి సహకారం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో (ఎన్.ఎస్.ఎఫ్.జె) ఎస్ సుదర్శన్, యు.రాజు, రమేష్, వి.హరి, తులసి రావు పలువురు బాక్సింగ్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## నర్సీపట్నంలో సీపీఐ ఆవిర్భవ దినోత్సవం



నర్సీపట్నం : నర్సీపట్నంలో గురువారం 95వ భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిగాయి. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శ్రీనివాసచౌదరి జెండాను ఎగురవేసి పిల్లలకు మిఠాయిలు పంచిపట్టారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం రూరల్ మండల కార్యదర్శి శ్రీరామ్మూర్తి మహిళా సమాఖ్య నాయకురాళ్లు రావమ్మ, లక్ష్మి, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా సహాయ కార్యదర్శి ఎం.అప్పలరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నర్సీపట్నంలో వంగవీటి రంగా వర్ధంతి



రంగాకు నివాళ్లు అర్పిస్తున్న దృశ్యం

నర్సీపట్నం : వంగవీటి మోహన్‌రంగ 31వ వర్ధంతి సందర్భంగా రంగా మిత్ర మండలి అధ్యక్షులు ముత్యాల రమేష్ ఆధ్వర్యంలో గురువారం నర్సీపట్నం రామారావుపేటలోని రంగా విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమానికి పార్టీలకతీతంగా రంగా అభిమానులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మీసాల సుబ్బన్న మాట్లాడుతూ కాంగ్రెస్ రాజకీయ నాయకులు, విజయవాడ తూర్పు నియోజక వర్గ మాజీ శాసన సభ్యులు వంగవీటి మోహన్ రంగా 1988 డిసెంబరు 26న ప్రత్యర్థుల దాడిలో మరణించారన్నారు. రంగా ఆశయాలు రాష్ట్ర వ్యాప్తంగా విస్తరిస్తున్న సమయంలో అప్పటికే నిరాహారదీక్షలో ఉన్న రంగాను దారుణంగా హత్య చేశారన్నారు. ఈ సంఘటనతో రాష్ట్ర వ్యాప్తంగా రంగా అభిమానులు రోడ్డెక్కడంతో 40 రోజుల పాటు కర్ఫ్యూ వాతావరణం నెలకొందన్నారు. రంగ మిత్ర మండలి అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ రంగా ఆశయ సాధన కోసం యువత కృషి చేయాలన్నారు. బడుగు, బలహీన వర్గాల కోసం ఆయన ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మీసాల సత్యనారాయణ, నంగిన రమణ, ముత్యాల మోహన్, వాకా జాని, రామారావుపేట యూత్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తగరపువలస అన్నా క్యాంటీన్‌ను ప్రభుత్వ వైద్యశాలగా ఉపయోగించాలి

**బిజేపి మహిళ మోర్చా నాయకురాలు**



భీమునిపట్నం : భీమిలి మహిళ మోర్చా భారతీయ జనతా పార్టీ నాయకురాలు గనివాడ పార్వతి తగరపువలస లో ఆసుపత్రి ఉండడం ఎంతైనా అవసరం ఉందని తెలియజేశారు.తగరపువలస నిత్యం రద్దీగా ఉండి జనజీవనం మరియు జాతీయ రహదారి ఉన్నందున నిత్యము ఏదో ఒక దుర్ఘటన జరుగుతోందని, ప్రభుత్వ ఆసుపత్రి తగరపువలస లో ఉండడం ఎంతైనా అవసరమని తెలియజేశారు.ఏదైనా కారణంతో అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ప్రభుత్వ వైద్యము అందక ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి ఎంతో డబ్బులను ఖర్చుపెట్టి చికిత్స చేయించుకుంటున్నారని.భీమిలి ఆసుపత్రికి రవాణా సౌకర్యం కూడా సరిగ్గా లేనందున రోగులు సరైన సమయంలో వైద్యము చేయించుటకు కుదరడంలేదని. తగరపువలస అన్నా క్యాంటీన్ ను వైద్యశాలగా ఉపయోగిస్తే బాగుంటుందని తెలిపారు. వైద ్యశాల ఉంటె ఎంతో మందికి ఉపయోగకరంగా ఉంటుం దని తెలిపారు. దీని కోసం మా పార్టీ తరపున పోరాటం చేస్తామని తెలియజేశారు.

# గోస్తనీ నదిపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

**గిరిజన సంఘం ఉపాధ్యక్షులు యస్.కొండలరావు**



అనంతగిరి : అనంతగిరి మండలం కాశీపట్నం పంచాయతీ కేంద్రంలో సంత బజారు లో గిరిజన సంఘం ఆధ్వర్యంలో రొంపల్లి పంచాయతీ పరిధిలోని సుమారు 50 గిరిజన గ్రామాలు ఉన్నాయి గ్రామాలకు రోడ్డు సౌకర్యం లేక గోస్తని నదీ లో బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ కొండలరావు డిమాండ్ చేస్తూ గిరిజన ప్రాంతాల్లో ప్రభుత్వం మంచినీటి రోడ్లు బ్రిడ్జి లు నిర్మస్తున్నమని చెబు తుందీ ప్రభుత్వం కానీ ప్రభు త్వం గిరిజన ప్రాంతాల్లో నివ సిస్తున్న గిరిజన ప్రజాలకు కనీ సం రోడ్లు మంచినీటి తదితర సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైం దన్నారు

వెంటనే రొంపల్లి గిరిజన ప్రజాలకు రోడ్డు బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని తక్షణమే జ్వర బాధితులకు కూడా ఆసుపత్రికి వెల్లడానికి అవకాశం లేకుండా పోయింది అని రహాధారి నిమిత్తం తగు చర్యలు తీసుకోవాలని అధికారులను వారు కోరారు ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు కె.సింగులు, ఎమ్.క్రిష్ణ రొంపల్లి మాజీ ఎమ్ పిటిసి. గంగులు,పెద్ద ఎత్తున రొంపల్లి పంచాయితీ కు చెందిన గిరిజనులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థుల సూర్యగ్రహణ వీక్షణ



మధురవాడ : మహా విశాఖ నాలుగో వార్డ్ పరిధి చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక జిల్లా కమిటీ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు సంపూర్ణ సూర్యగ్రహణం వీక్షణ కార్య క్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా కళ్ళకు రక్షణ కొరకు ఏర్పాటుచేసిన ఫిల్టర్లు ద్వారా ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు సూర్య గ్రహణం తాలూకా కమనీయ దృశ్యాలు వీక్షించారు ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ ఎం రాజబాబు, విజ్ఞాన వేదిక సభ్యులు ఎస్ సోమేష్ ఆధ్వర్యంలో సుమారు 3 వేల మంది విద్యార్థులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వార్డు అధ్యక్షులే పార్టీ పటిష్టతకు కీలకం



విశాఖపట్నం : వార్డు అధ్యక్షులే పార్టీ పటిష్టతకు, బలోపేతానికి కీలకమని క్షేత్రస్థాయిలో పార్టీని మరింత ముందుకు తీసుకుని వెళ్ళాల్సిన బాధ్యత వార్డు అధ్యక్షులపై వుందని మాజీ ఎమ్మెల్సీ, సీనియర్ భాజపా నాయకుడు పి.వి.చలపతిరావు పేర్కొన్నారు. విశాఖపట్నం తూర్పు నియోజకవర్గ పరిధిలోని వివిధ వార్డు భారతీయ జనతాపార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన నూతన అధ్యక్షులు ఆయనను స్థానిక నివాసంలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చలపతిరావు మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన వార్డు అధ్యక్షులను అభినందిస్తూ ఆశీర్వదించారు. వీరిని ఉద్దేశించి మాట్లాడుతూ ఈ దేశ భద్రత, సమగ్రత, సుస్థిరతకు భారతీయ జనతా పార్టీ శరణ్యమని కొనియాడారు.

నూతనంగా ఎన్నికైన 1వవార్డు ప్రెసిడెంట్ వాసుపల్లి పురుషోత్తం, 2వవార్డు రమేష్, 3వవార్డు వెంకటేశ్వరరావు, 6వవార్డు డి.వి.అచ్యుతరావు, 8వవార్డు రాజేశ్వరి, 10వవార్డు షేక్ సుభాన్, 16వవార్డు హరనాథ్, 17వవార్డు కదిరిరాము, 19వవార్డు శంకరరావులు ఆయనను సత్కరించారు. అతిధులుగా తూర్పు నియోజకవర్గ సహ కన్వీనర్ కర్రి ధనుంజయనాయుడు, కె.కె.ఎస్.రామరాజు, కాండ్రేగుల రామకృష్ణ, మండల అప్పారావు తదితరులు పాలొతీఙ్గన్నారు.

## నర్సీపట్నంలో ర్యాష్ డ్రైవింగ్, మహిళను వివస్త్రను చేసిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు

- భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు జరగవని పోలీసులు బాధితులకు హామీ
- బాధితులకు భరోసా కల్పించే విధంగా తగు చర్యలు చేపడతామని పోలీసులు హామీ



బాధిత ఆటోడ్రైవర్ నుండి వివరాలు తీసుకుంటున్న ఏఎస్పీ రిషాంత్‌రెడ్డి

నర్సీపట్నం : నర్సీపట్నంలో హల్‌చల్ చేసి ఆటో డ్రైవర్‌ను అన్యాయంగా కొట్టి, మహిళను వివస్త్రను చేసిన సంఘటనలో నర్సీపట్నంకు చెందిన బగడు రామకృష్ణ(కాపు), ఎలిశెట్టి నాగేశ్వర రావు(అయ్యరక)పై సెక్షన్ 341, 354(బి), 509, 506, 323 రెడ్ విత్ 34 ఐపిసి, సెక్షన్ 3(1)(ఇ), 3(2)(విఎ) ఎస్సీ, ఎస్టీ పిఒఎ అమైండ్‌మెండ్ యాక్టు 2015 ప్రకారం నర్సీపట్నం టౌన్ సిఐ స్వామినాయుడు కేసు నమోదు చేశారు. గురువారం నర్సీపట్నం ఏఎస్పీ రిషాంత్‌రెడ్డి టౌన్ పోలీస్‌స్టేషన్‌లో బాధితుల వద్ద నుండి వ్యక్తిగత సమాచారాన్ని, విషయాన్ని సేకరించి రికార్డు చేశారు. అనంతరం బాధితుల నుండి కులధృవీకరణ పత్రాలను, ఆధార్ పత్రాలను పట్టణ పోలీసులు తీసుకున్నారు. ఇటువంటి సంఘటనలు జరగడం పట్ల దళిత సంఘాల నాయకులు ఆవేదన చెందుతున్నారు. పోలీసులు వేగంగా స్పందించి కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్‌కు పంపించడం పట్ల వారు ఒకింత శాంతించారు. అయితే నర్సీపట్నంలో టూవీలర్స్ ర్యాష్ డ్రైవింగ్ ఎక్కువైందని దళిత సంఘాల నాయకులు, ఆటో డ్రైవర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆటో డ్రైవర్లను టార్గెట్ చేసుకుంటూ కొంత మంది రౌడీ మూకలు ఆటో డ్రైవర్‌ను కొట్టడం పట్ల త్వరలో వివిధ ప్రజాసంఘాలు ఆందోళన చేపట్టనున్నట్లు తెలిసింది. నడి రోడ్డులో మహిళలను వివస్త్రను చేయడం పట్ల మహిళలు ఆవేదన చెందుతున్నారు. నర్సీపట్నంలో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికార ప్రతిపక్ష నాయకులు నోర్లు తెరవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# అనంతగిరిలో పెద్ద ఎత్తున గంజాయి స్వాధీనం



అనంతగిరి మండల కేంద్రములో పోలీసు వారు తనిఖీ చేస్తుండగా పట్టుబడ్డ గంజాయి లారీ, అరకులోయ సిఐ పైడయ్య, అనంతగిరి యస్ఐ ఐ,సుధాకర్

అనంతగిరి : అనంతగిరి మండల కేంద్రములో గురువారం 32 లక్షలు విలువైన గంజాయిని అనంతగిరి పోలీసు వారు పట్టుకొని. లారీ స్వాధీనం చేసు కున్నారు.

6గురు నిందితులను పట్టు కున్నారు. ముంచంగిపుట్టు మండలం నకు చెందినవారు ముగ్గురు, పాడువా ఒక్కరు, లమాతాపుట్ ఒక్కరు, ఉత్తర ప్రదేశ్ ఒక్కరు, పాడువాలో ఖరీదు చేసి లారీపై ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర మునకు తరలిస్తుండగా అనంతగిరి పోలీసు వారు తనిఖీ చేస్తుండగా పట్టుబడ్డారు, నలుగురను అరెస్టు చేయగా ఇద్దరు పరార్ అయినారు వాహ నాలు తనిఖీలో పట్టుకొన్నట్లు అరకు లోయ సిఐ పైడయ్య, అనంతగిరి ఎస్ఐ సుధాకర్ తెలిపారు.

# విజయశ్రీ ఫార్మా కంపెనీలో ప్రమాదం

## - ఒకరు మృతి - ఇద్దరు పరిస్థితి విషమం





పరవాడ: జవహర్ లాల్ నెహు పార్మసిటిలో గల విజయశ్రీ పార్మకంపెనీలో బుదవారము రాత్రి ప్రమాదంచోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా ఇద్దరు పరిస్థితి విషమంగా ఉంది. ఈ ప్రమాదానికి సంబంధించి పరవాడ రైటర్ శంకర్ తెలిపిన వివరాలు ప్రకారము విజయశ్రీపార్మ కంపెనీలో బుదవారము రాత్రి విష వాయవులు పీల్చడము వలన ఒకరు (వన్ టౌనికి చెందిన శ్రీధర్) మృతి చెందారు. మరొక ఇద్దరు (సబ్బవరానికి చెందిన అప్పారావు, శ్రీకాకుళానికి చెందిన చంద్రమోహన్) పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు. వీరు సిటికీ చెందిన ఓ ప్రైవేట్ హస్పటల్‌లో చికిత్స పొందుతున్నారని తెలిపారు. ఈ సంఘటన పై పరవాడ సిఐ రఘువీర్ విష్ణు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రాష్ట్ర హైకోర్టును మార్చవద్దని

# న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన



పెద్దాపురం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టును అమరావతి నుంచి కర్నూలుకు మార్చాలన్న రాష్ట్ర ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా గురువారం పెద్దాపురం బార్ అసోసియేషన్‌కు చెందిన న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు వేదుల సుబ్రహ్మణ్యం, కార్యదర్శి తటపర్తి సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శి కందుల నరేష్‌కుమార్, న్యాయవాదులు డివిఎస్.నారాయణ, కొత్తెం చంటిబాబు, దేవులపల్లి సత్యనారాయణమూర్తి, చిక్కం శివ, చిటికిన చంద్రశేఖర్, అత్తిలి ప్రభూజీ తదితరులు పాల్గొన్నారు.

నేడు కూడా విధులు బహిష్కరణ కొనసాగుతుందని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వేదుల సుబ్రహ్మణ్యం తెలిపారు.

## ముఖ్యమంత్రి జగన్ కి స్వాగతం పలికేందుకు సన్నిద్ధం కండి

## కార్యకర్తలకు కె.కె.రాజు పిలుపు



సీతమ్మధార : విశాఖను కార్యనిర్వాహక రాజధానిగా చేసేందుకు ప్రకటన చేసిన తరువాత మొదట సారిగా నెల28 న విశాఖ నగరానికి రానున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికి ఉత్తర నియోజకవర్గ పరిధిలోని గల కార్యకర్తలు అందరూ కలిసి భారీగా తరలివెళ్లి స్వాగతం పలకాలనీ విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు కార్యకర్తలుకు సూచించారు. గురువారం బాలయ్య శాస్త్రి లేఔట్ లో గల ఉత్తర నియోజకవర్గ కార్యాలయంలో కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించి వార్డుల వారీగా స్వాగతం పలికే ప్రదేసాలను నిర్దేశించారు.

ఈ కార్య క్రమంలో నియోజకవర్గ పరిధిలో గల వార్డు అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పలు గ్రామాల్లో సీపీఐ వ్యవస్థాపక దినోత్సవం



గొలుగొండలో అరుణ పతాకావిష్కరణ చేస్తున్న దృశ్యం

గొలుగొండ : గొలుగొండ మండలంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ వ్యవస్థాపక దినోత్సవాన్ని నిర్వహించారు. మండలంలోని గుండుపాల, చీడిగుమ్మల, గొలుగొండ, చోద్యం, కేడిపేట గ్రామాల్లో అరుణ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మాకిరెడ్డి రామునాయుడు మాట్లాడుతూ ఆనాటి త్యాగమూర్తుల ఆశయ సాధన కొరకు ఈనాటి హక్కుల ప్రజావ్యతిరేక విధానాలను ఖండిస్తూ బడుగు బలహీన, హరిజన, గిరిజన ప్రజల పక్షాన ఎర్రజెండా సాక్షిగా దేశంలో మనిషి మరో మనిషిని దోపిడి చేస్తున్నంత కాలం కమ్యూనిస్టు పార్టీ నిరంతరం ఉద్యమిస్తుందన్నారు. గొలుగొండ మండలంలో గిరిజన గ్రామాలను పాడేరు ఐటిడిఎలో అనుసంధానం చేయాలని, నర్సీపట్నం ప్రాంతంలో మినీ ఐటిడిఎ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి మేకా సత్యనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కె.గునూరు సత్యనారాయణ, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు గుడాల రాధాకృష్ణ, బోగా సత్తిబాబు, కిల్లాడ అప్పలనాయుడు, పోతల సత్యనారాయణ, గిరిజన సమాఖ్య కార్యదర్శి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# సిఎం జగన్ అన్నకు ఘనస్వాగతం పలకండి

## వైసీపీ సిఇసి సభ్యులు పైల శ్రీనువాస్



పరవాడ : విశాఖ ఉత్సవాల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డివిశాఖ నగరానికి వస్తున్న శుభ సందర్భంగా భారీగాపరవాడ మండలములో గలకార్యకర్తలు నాయకులు అదికసంఖ్యలో హజరై సిఎం జగన్ అన్నకు గణ స్వాగతం పలకాలని రాష్ట్ర సిఇసి సభ్యులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ప్రదానకార్యదర్శి చుక్కరామునాయుడు, మండల పార్టీ అధ్యక్షులు సిరిపురుపు అప్పలనాయుడు , మండల యూత్ ప్రెసిడెంట్ పెద్దిశెట్టి శేఖర్, మాజీ అర్ ఇసియస్ చైర్మన్ చల్లా కనకరావు, మాజీ ఎంపిటిసి సభ్యులు కుంద్రాపు సీతారామయ్య, కోన రామారావు,బురద రాజు, బుస అప్పలరాజు , బొద్దపు చిన్నా రావు,తాతజి, బండారు రామారావు, పైలహరేష్, పైలటివి అప్పారావు,కావలి వాసు,కావలి రాజు, పల్లా గోవింద్, బంధం నగేష్, వెన్నెల సన్యాసిరావు, వెన్నెల అప్పారావు, వెన్నెల నరసింగరావు, బోండా కనకరావు, బండారు రాజశేఖర్, డెక్క శ్రీను, గొర్లి ఎరుకునాయుడు, బొద్దపు చిన్నారావు, మెడిశెట్టి వెంకటరావు, దాట్ల గణేష్ రాజు, పల్లా అప్పారావు, కిరణ్ చంద్, సత్యనారాయణ, ఒమ్మి అర్జున్ రావు, కోరుకొండ వెంకట రమణ, మడక సూరిబాబు, మడక గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వర్గీయ వంగవీటి మోహనరంగ వర్ధంతి వేడుకలు



గాజువాక: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రజానాయకుడు స్వర్గీయ వంగవీటిమోహన్‌రంగా 31వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గాజువాక శ్రీకృష్ణదేవరాయ జంక్షన్ వద్ద గాజువాక కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో అభిమానులు, కాపు సంఘ నాయకులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గాజువాక మొదటి ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య పాల్గొని ఆయన చిత్రపటానికి పూల మాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం అహర్నిషలు కష్టబడి పనిచేసి ప్రజల హృదయాలలో చెరగని ముద్రవేసారని కొనియాడారు. కాపు కులంలో గర్వించదగిన నాయకుల్లో రంగా ఒకరని కొనియాడారు. అనంతరం పేదమహిళలకు చీరలను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో గాజువాక కాపు నాయకులు, అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# అంబేద్కర్ కాలనీలో బోరు నిర్మాణ పనులు ప్రారంభం

దేవరాపల్లి : స్థానిక అంబేద్కర్ కాలనీలో బోరు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి మండల పరిషత్ ద్వారా మంజూరైన 70 వేల రూపాయలతో నిర్మాణ పనులకు మాజీ వార్డు మెంబర్లు గురువారం కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభానికి శ్రీకారం చుట్టారు.

మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కర్ రావు సహకారంతో బోరు మంజూరు పట్లా వారు హర్షం వ్యక్తం చేశారు. ఆయనకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్లు వారధి అప్పలనర్స, పొటెల అచ్చిబాబు, సబ్బవరపు మాలిబాబు, స్థానిక అంబేద్కర్ యూత్ సంఘం అధ్యక్షులు కాటపల్లి అప్పారావు, కంకడాల సన్ని బాబు, నాగభూషణం, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గ్యార్వి షరీఫ్ వేడుకలకు ఏర్పాట్లు



కంచరపాలెం : జీవీఎంసీ 40 వ వార్డు పరిది డాక్టర్ జాకీర్ హుస్సేన్ నగర్ మస్జీద్ -ఈ -అల్ ఖదీర్ ఆధ్వర్యంలో శుక్రవారం , శనివారం రెండు రోజుల పాటు నిర్వహించనున్న హజ్రత్ గౌస్ ఫాక్ నిషాని ఉర్స్ ఉత్సవాలకు సంబందించి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఉర్స్ ఉత్సవ కమిటీ అద్యక్షులు షేక్ నూరి తెలియజేశారు. ఈమేరకు కోలని చుట్టు ప్రక్కల ప్రాంతాలు మస్జిద్, నిషాని వద్ద విద్యుత్ కాంతులచే ప్రత్యేకంగ అలం కరించారు. ఈసందర్బంగా నిర్వహకులు మాట్లడుతూ ఉర్స్ ఉత్సవల్లో బాగంగా శుక్రవారం ఉదయం ఖురాన్ పఠనం అలాగే సాయంత్రం మర్రిపాలెం పరిశర ప్రాంతల్లో చందనోత్సవ ర్యాలీ నిర్వహించి రాత్రి గౌస్ ఫాక్ నిషాని షరిఫ్ వద్ద ఫతేహా నిర్వహిస్తామన్నారు. అదేవిదంగా శనివారం సాయంత్రం ప్రముఖ మౌలానా ముస్లిం మత గురువులుచే తకృర్ చిన్నారులచే నాతే కలాం ఆలపించి అనంతరం దావత్ నిర్వహిస్తామని తెలియజేశారు.

# క్రమశిక్షణ...నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యం

## ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాసరావు



విశాఖపట్నం: విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తూ, నైపుణ్యాభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని ఏయూ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు అన్నారు. ప్రిన్సిపాల్‌గా పదవీ బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా గత సంవత్సర కాలంలో నిర్వహించిన అభివృద్ధి కార్యక్రమాలను ఆయన వివరించారు. క్రమశిక్షణ విద్యార్థి దశలో క్రమశిక్షణ వ్యక్తి ఉన్నతికి ఎంతో ఉపకరిస్తుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రతీ విద్యార్థి క్రమశిక్షణతో మెలగే విధగా వారిని తీర్చిదిద్దుతున్నారు. నిత్యం తరగతులకు, ప్రాక్టికల్స్‌కు హాజరు కావడం, వీటిని స్వయంగా ప్రిన్సిపాల్ నిత్యం పర్యవేక్షించడం జరుగుతోంది. -తరగతిగదుల్లో అవసరమైన ఫర్నిచర్ ఏర్పాటుచేసి, మరమ్మత్తులు పూర్తిచేసారు.
-హాస్టల్‌లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి, విద్యార్థినులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు యుద్ధప్రాతిపదికన చేపట్టారు. -ఇంజనీరింగ్ చివరి సంవత్సరం విద్యార్థులు ఉపాధి అవకాశాలకు ఒడిసిపట్టే విధంగా క్యాంపస్ రిక్రూట్‌మెంట్ ట్రైనింగ్(సిఆర్‌టి)ని నిర్వహించి, వారిని సంసిద్ధులను చేసారు.

పరిశ్రమలకు చెందిన నిపుణులతో ప్రత్యేక ప్రసంగాలు, తర్ఫీదును విద్యార్థులకు అందించడం జరిగింది. -పరీక్షల సమయంలో ఇన్విజిలేషన్‌లో ప్రతీ అధ్యాపకులు భాగం కావడం వలన పరీక్షల నిర్వహణ పటిష్టంగా జరుగుతున్నాయి. -సామాజిక వనాలు పెంచే చర్యల్లో భాగంగా కోరమండల్ ఫెర్టిలైజర్స్ సహాయంతో వేల సంఖ్యలో మెక్కలను పెంచే కార్యక్రమం విజయవంతంగా నిర్వహిస్తున్నారు.

# విద్యా నైపుణ్యాల విస్తరణ ఫెస్ట్ విజయవంతం కావాలి

## - ఎయు విసి ప్రొ.పివిజిడి ప్రసాద్‌రెడ్డి

విశాఖపట్నం: విద్యా నైపుణ్యాల విస్తరణకై జరుగుతున్న స్టూడెంట్ ఫెస్ట్ విజయవంతం కావాలని ఎయు విసి ప్రొ.పివిజిడి ప్రసాద్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం ఎస్.ఎఫ్.ఐ స్వర్ణోత్సవాలు సందర్భంగా "వైజాగ్ స్టూడెంట్స్ ఫెస్ట్" ప్రారంభ సభ ఎయు కాన్వొకేషన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సభకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ ఫెస్ట్ ప్రారంభ సభకు ఎయు రిజిస్ట్రార్ ప్రొ॥వి.కృష్ణమోహన్, మాజీ విసి కె.వి.రమణ, ఎస్.ఎఫ్.ఐ పూర్వ జిల్లా కార్యదర్శి డా.బి.గంగారావు, వైజాగ్‌ఫెస్ట్ కన్వీనర్ ఎ.అజయ్‌శర్మ, ఎస్.ఎఫ్.ఐ రాష్ట్ర కార్యదర్శి కె.రమేష్, రాష్ట్ర నాయకులు రాజారత్నం, పూర్వ నాయకులు ఆర్.కె.ఎస్.వి.కుమార్, సుమిత్ర, పూర్ణిమా, బి.జగన్, ఆర్.కె.నాయుడు తదితరులు పాల్గొని మాట్లాడారు. ఎస్.ఎఫ్.ఐ పూర్వ జిల్లా కార్యదర్శి డాక్టర్ బి.గంగారావు మాట్లాడుతూ ఎస్.ఎఫ్.ఐ 1970లో ఏర్పడినప్పుడే చదువు-పోరాడు అనే నినాదంతో ఏర్పడిం దన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికై నిరంతరం ఎనలేని పోరాటాలు చేపట్టి అనేక విజయాలు సాధించిందన్నారు. విశాఖపట్నం ఆంధ్రా యూనివర్శిటీ ప్రపంచానికే ఒక తలమానికమని, ఇక్కడ చదువుకున్న వారెంతోమంది రాజకీయ నాయకులు, మేధావులుగా, ఉన్నస్థాయి అధికారులుగా గొప్ప పేరుప్రఖ్యాతలను తెచ్చేవిధంగా తీర్చిదిద్దిందన్నారు. గత 25ఏళ్ళ నుండి నయా సరళీకరణ ఆర్థిక విధానాలలో భాగంగా ప్రాథమిక విద్య నుండి ఉన్నత విద్య వరకు అనేక మార్పులను చేసి సామాన్య, మధ్యతరగతి విద్యార్థులకు విద్య నుండి దూరం చేస్తున్నారన్నారు. చదువుతూ చదువుకై పోరాడాల్సిన ఆవిశ్యకత ప్రతి ఒక్కరికీ తెలియజేయాలన్నారు. నేడు బిజెపి ప్రభుత్వం మరోఅడుగు ముందుకేసి కాషాయి విద్యను తీసుకురావడానికి అనేక ప్రయత్నాలు చేస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మరో మాతృభాషను రద్దుచేసి ఇంగ్లీష్ మాధ్యమాన్ని ప్రవేశపెట్టడం, యూనివర్శిటీల భూములను ప్రైవేట్‌వారికి కట్టబెట్టే చర్యలు చేపట్టడంతో భవిష్ తరానికి విద్య మరింత దూరమయ్యే ప్రమాదాన్ని గుర్తించాలన్నారు. శాస్త్రీయ విద్య ద్వారా విద్యార్థులను చైతన్యం చేయాలన్నారు. అందుకు ఈ ఫెస్ట్‌ను విజయవంతం కావాలని కోరారు. ఎస్.ఎఫ్.ఐ రాష్ట్ర కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ ఎస్.ఎఫ్.ఐ రాష్ట్ర వ్యాప్తంగా స్వర్ణోత్సవాలను జరుపుకుంటోందన్నారు. అందులో భాగంగా విశాఖనగరం ఎయులో ఈ రోజు నుండి 31వరకు ఈ ఫెస్ట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో అనేక సాంస్కృతిక, కళా ప్రదర్శనలు, బుక్ ఫెస్టివల్, ఫొటో, సైన్సు ఎగ్జిబిషన్స్, షార్ట్‌ఫిల్మ్, కవిసమ్మేళనం వంటి 18 రకాల ఈవెంట్స్ టిఎల్ఎన్ సభా హాల్ వద్ద, ఎయు అవుట్‌గేటు వద్ద ఉన్న కామర్స్ డిపార్టుమెంట్లలో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారి, నాయుడు, గౌతమ్, షరీఫ్, మనీష్, రవితేజ తదితరులు నాయకత్వం వహించారు.

# ఘనంగా ముగిసిన శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిరమాసోత్సవములు



విశాఖపట్నం: శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానము విజయవంతంగా ముగిసిన మార్గశిరమాసోత్సవములు శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో జరుపబడుచున్న మార్గశిరమాసోత్సవములు అంగరంగ వైభవంగా నిర్వహింపబడినవి. సూర్యగ్రహణం అనంతరం సంప్రోక్షం తదుపరి నేడు యధావిధిగా శ్రీ చక్రనవవర్ణార్చన, లక్ష్మీ హోమం నిర్వహించుట జరిగినది. సహస్ర ఘటాభిషేఖం తదుపరి శ్రీ అమ్మవార్కి పంచామృతాభిషేకం నిర్వహించి, సాయంత్రం 7.00 గం..టల నుండి భక్తులకు శ్రీ అమ్మవారి దర్శనములు కల్పించబడినవి. నేడు శ్రీ అమ్మవారి కనకమహాలక్ష్మీ అలంకారము నగరంలో గల శ్రీ కనక మహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో మార్గశిరమాసోత్సవములు సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అష్టలక్ష్మీ అలంకారాములలో బాగంగా నేడు శ్రీ కనకమహాలక్ష్మీ అలంకారంతో దర్శనమిచ్చారు.

**సాంస్కృతిక కార్యక్రమం:**

సాంస్కృతిక కార్యక్రమములలో భాగంగా నేడు శ్రీ ఇంద్రాణి రెడ్డి వారిచే కూచిపూడి నృత్యం, శెట్టి జగ్గు నాయుడు వారిచే బామాకలాపం, కె. విద్యా వారిచే భక్తి సంగీతం భక్తులను ఎంతగానో అలరించినది.

ఈ కార్యక్రమములో ఆలయ ఉపకమీషనర్ కార్యనిర్వాహణాధికారి ఎన్.వి.ఎస్.ఎన్. మూర్తి, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికార్లు వి. రాంబాబు, వి.బి.వి. రమణ మూర్తి, ఉపకార్యనిర్వాక ఇంజనీర్లు సిహెచ్.వి.రమణ, బి. రాంబాబు, సహాయ ఇంజనీరు కె.ఎస్.ఎన్. మూర్తి, డి.వి.ఎస్.ఆర్. రాజు, పర్యవేక్షకులు ఎన్.వి.వి.ఎస్.ఎస్.ఏ.ఎన్. రాజు, పి. శ్రీనివాస్, ఏ. త్రిమూర్తులు, శ్రీమతి యు. గాయత్రి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పంపిణీ



నర్సీపట్నం: కేన్సర్ ఆపరేషన్ నిమిత్తం నాతవరం మండలం గన్నవరం గ్రామానికి చెందిన సుర్ల సత్య దుర్గదేవికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ.1.50 లక్షల చెక్కును పెదబొడ్డేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అందజేశారు.

ఈ కార్యక్రమంలో నాతవరం మండల వైసిపి నాయకులు అంకంరెడ్డి జమీల్, మండల వైసిపి అధ్యక్షులు శెట్టి నూకరాజు, గన్నవరం వైసిపి నాయకులు పైల సునీల్, గొర్లి వరహాలబాబు, పైల పోతురాజు తదితర్లు పాల్గొన్నారు.

# ఏసు క్రీస్తు బోధనలు అనుసరించాలి-రమణారావు



అమలాపురం : ఏసు క్రీస్తు బోధనలను ప్రతీ ఒక్కరూ అనుసరించాలని ప్రముఖ సామాజిక వేత్త, వైఎస్ఆర్‌సిపి నాయకులు కుంచే రమణారావు పేర్కొన్నారు. క్రిస్మస్ వేడుకల్లో భాగంలో అమలాపురం మండలం రంగాపురంలోని సియోను ప్రార్థన మందిరంలో ఆయన పాల్గొని క్రిస్మస్ కేక్‌ను కట్‌చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రమణారావు మాట్లాడుతూ క్రిస్మస్ సందర్భంగా ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలును ఏసుక్రీస్తు కలుగజేయాలని ఆయన అకాంక్షించారు. అలాగే చర్చి పాస్టర్ ప్రత్యేక క్రిస్మస్ గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నక్కా సంపత్‌కుమార్, సాధనాల శ్రీను, పి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# షేక్ కాలేష బేగంకు వర్సిటీ డాక్టరేట్

## ఉత్తర్వులు అందజేసి అభినందించిన వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి

విశాఖపట్నం: ఆంధ్రవిశ్వవిద్యాలయం విద్యా విభాగం పరిశోధక విద్యార్థిని షేక్ కాలేష బేగంకు వర్సిటీ డాక్టరేట్ లభించింది. ఐఏఎస్ఇ విభాగ ఆచార్యులు డాక్టర్ టి.షారోన్ రాజు పర్యవేక్షణలో ' పర్సెప్షన్స్ ఆఫ్ టీచర్స్ టువర్డ్స్ ఆక్యుపేషనల్ స్ట్రెస్ ఎట్ సెకండరీ లెవెల్ ఇన్ విశాఖపట్నం డిస్ట్రిక్ట్, ఆంధ్రప్రదేశ్' అంశంపై జరిపిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది. వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి గురువారం ఉదయం తన కార్యాలయంలో కాలేష బేగంకు డాక్టరేట్ ఉత్తర్వులను అందజేసి అభినందించారు. పాఠ్య ప్రణాళికను సిద్ధం చేసుకుని ముందస్తు సన్నద్ధతతో పనిచేయడం వలన వత్తిడిని నియంత్రించవచ్చును. ప్రభుత్వ పరంగా ఉపాధ్యాయులకు ఉపయుక్తంగా ఇంటర్నెట్, కంప్యూటర్ సదుపాయాలను కల్పన చేయడం వలన సమర్ధవంతమైన బోధన సాధ్యపడుతుందని తన పరిశోధనలో వివరించారు. పాఠశాలల్లో ఉపాధ్యాముల-విద్యార్థులు నిష్పత్తి 1-30 గా ఉండాలి.తన పరిశోధనలో భాగంగా అధ్యాపకులకు, పాఠశాల యాజమాన్యాలకు పలు సూచనలు చేశారు. సానుకూల దృక్పధం కలిగి ఉండటం అధ్యాపకుల్లో మానసిక వత్తిడిని దరిచేరనివ్వదని, దీనిని పెంపొందించుకోవాలని పరిశోధకురాలు సూచించారు. సమాజ సహకారం అధ్యాపకులు సమర్ధంగా విధుల నిర్వహణకు ఉపకరిస్తుంది. పాఠశాలల్లో యోగా, ధ్యానం కార్యక్రమాలను కాలానుగుణంగా నిర్వహించడం సత్ఫలితాలను ఇస్తాయి.అధ్యాపకులు మధ్య సహృద్భావ వాతావరణం నెలకొల్పడంలో పాఠశాల యాజమాన్యాలు చొరవ చూపాలి. రిఫ్రెషర్ కోర్సుల నిర్వహణ, పాఠశాల అంతర్గతంగా సహకారం, అధ్యాపకులకు సమాన ప్రాతినిధ్యం, సహకారం అందించడం వంటి అంశాలు అధ్యాపకుల పనితీరును ప్రభావితం చేస్తాయని గుర్తించారు. మహిళా అధ్యాపకులు కుటుంబాన్ని సమన్వయం చేస్తూ పాఠశాలలో బోధనలో సమర్ధవంతంగా పనిచేస్తున్నలు గుర్తించారు. పాఠశాల యాజమాన్యాలు, ప్రభుత్వం దీనికి అనువైన పరిస్థితులు కల్పించడం వలన అధ్యాపకులపై వత్తిడిని తగ్గించడం సాధ్యపడుతుందని వివరించారు.

# మహిళా రక్షణకు పోలీసుశాఖ కృషి

## నర్సీపట్నం టౌన్ ఎస్సై లక్ష్మణరావు



నర్సీపట్నం: మహిళా భద్రతకు పోలీసుశాఖ కృషి చేస్తుందని నర్సీపట్నం టౌన్ ఎస్సై కె.లక్ష్మణరావు అన్నారు. గురువారం నర్సీపట్నం టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని లింగాపురం గ్రామంలో మహిళా మిత్ర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మహిళా రక్షణ కోసం పోలీసుశాఖ పటిష్ట చర్యలు తీసుకుంటుందన్నారు. ఎవరైనా ఇబ్బందులు పెడితే వెంటనే 100కు కాల్ చేయాలన్నారు. మహిళలు నేరాలు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మతోన్మాదాన్ని తరిమికొడదాం మోడీ పాలన కు చరమ గీతం పాడుదాం

## సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు పిలుపు

కాకినాడ : దేశంలో రోజురోజుకు పెరుగుతున్న మతోన్మాదాన్ని తరిమి కొట్టాలని ,మోడీ పాలనకు చరమగీతం పాడాలని అన్ని వర్గాల ప్రజలకు సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు పిలుపునిచ్చారు.గురువారం సిపిఐ 95వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించు కుని జిల్లావ్యాప్తంగా ఘనంగా జెండా ఆవిష్కరణ చేసారు .కాకినాడ సాంబమూర్తి నగర్ సిపిఐ కార్యాలయంలో పార్టీ జెండాను సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు ఆవిష్కరించారు .అనంతరం జరిగిన కార్యక్రమానికి సిపిఐ నగర కార్యదర్శి టి.అన్నవరం అధ్యక్షత వహించారు.ముందుగా తాటిపాక మధు మాట్లాడుతూ నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ 6 సంవత్సరాల్లో దేశం తిరోగమన వైపు పయనిస్తుందని ఆయన అన్నారు .ఆర్ ఎస్ ఎస్ అజెండాను ను ముందుకు తీసుకెళ్లడానికి నరేంద్ర మోడీ అమిత్‌షా కంకణం కట్టుకున్నారని ఆయన అన్నారు .అందులో భాగంగానే బిజెపి అఖండ భారత హిందుత్వ రాజ్య స్థాపన లక్ష్యంగా అడుగులు వేస్తుందని ఆయన పేర్కొన్నారు .ఒకే దేశం ,ఒకే జెండా,ఒకే మతం ,ఒకే భాష ,ఒకే ఎన్నిక అనే నినాదంతో దేశాన్ని ముక్కలు చేయాలని చూస్తున్నారని ఆయన తెలిపారు .డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మోడీ తూట్లు పొందడానికి సిద్ధంగా ఉన్నారని అందులో భాగంగానే పౌరసత్వ సవరణ బిల్లును తీసుకు వచ్చారని ఆయన తెలియజేశారు .పౌరసత్వ సవరణ బిల్లు అంటే ఈ దేశ లౌకిక పునాదుల్ని ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని తగలబెట్టినట్టే అవుతుందని అని తెలియజేశారు .ఇలాంటి ఆగడాలను భారతదేశ ప్రజలు సహించరని ఆయన తెలియజేశారు .ఇప్పటికే భారతదేశంలో అనేక రాష్ట్రాలు మతోన్మాద పార్టీ బిజెపికి బుద్ధి చెప్పారని భవిష్యత్తులో స్వచ్ఛ జీరో అవుతుందని ఆయన తెలియజేశారు .పార్టీ శ్రేణులు సైద్ధాంతికంగా వారిని ఎదుర్కోవాలని ప్రజలను చైతన్యం చేయడానికి పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో రామయ్య ,అనిల్ నాయకులూ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ ఉత్సవ్ పోస్టర్ ఆవిష్కరణ



గొలుగొండ: మండలంలో పలు గ్రామాల్లో గురువారం ఈ నెల 28, 29 తేదీల్లో విశాఖలో జరిగే విశాఖ ఉత్సవ్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఏఎల్‌పురం వైసిపి సీనియర్ నాయకులు చిటికెల భాస్కరనాయుడు ఆధ్వర్యంలో పోస్టర్ విడుదల చేయగా రావణాపల్లి, కొత్తమల్లంపేట, పప్పుశెట్టిపాలెం, గొలుగొండ, జోగుంపేట తదితర గ్రామాల్లో విడుదల చేశారు.

విశాఖ ఉత్సవ్‌కు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాలను ప్రజలు విజయవంతం చేయాలని కోరారు.








తెలుగు సినిమాలు ఎర్రసైన్యం, చీమలదండు మొదలైన విప్లవ ప్రధానమైన సినిమాల నిర్మాత, నటుడు, రెడ్డి నారాయణమూర్తి గురువారం విశాఖ పార్లమెంట్ సభ్యుడు ఎంవీవీ సత్యనారాయణను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు విషయాలను పరస్పరం ముచ్చటించుకున్నారు.

## ప్రజల సహకారంతోనే స్వచ్ఛసర్వేక్షణ్-2020

### పరిశుభ్ర నగరాల పోటీలో విశాఖను ప్రదమ స్థానంలో నిలపండి

### నగర శాసనసభ్యులు గుడివాడ అమర్‌నాధ్, అదీప్‌రాజ్




విశాఖ సిటీ: పరిశుభ్ర నగరాల పోటీలో విశాఖను ప్రదమ స్థానంలో నిలపాలని నగర శాసనసభ్యులు గుడివాడ అమర్‌నాధ్ మరియు అదీప్‌రాజ్ అన్నారు. స్వచ్ఛసర్వేక్షణ్ 2020లో ప్రధమస్దానం సాధించాలంటే ప్రజల సహకారంతోనే సాధ్యపడుతుందని అన్నారు.

జివియంసి అధికారులు స్వచ్ఛ సర్వేక్షణ్ 2020 ప్రచార కార్యక్రమాలలో భాగంగా శాసన సభ్యులను కలసి ప్రజలకు సందేశాన్నివ్వ మని కోరగా, శాసనసభ్యులు మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ కార్యక్రమాలలో భాగంగా ప్రతి ఏటా జరుగుచున్న స్వచ్ఛ సర్వేక్షణ్ పోటీలలో ప్రదమ స్దానం సాధించడానికి పారిశుధ్య కార్మికులు చిత్త శుద్ధితో పనిచేస్తున్నారని, ప్రజల సహకారంతోనే నగరాన్ని అభివృద్ధి చేయవచ్చని అన్నారు. ప్లాస్టిక్ రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దాలని అన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులకు స్వస్తి పలకాలన్నారు.

ప్రతి ఇంటిలో చెత్తను వేరుచేసి, తడి చెత్త నుండి సేంద్రీయ ఎరువును తయారు చేసుకోవాలన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌కు ప్రజలందరూ సర్వే బృందం అడిగిన ఏడు అంశాలకు సానుకూల సమాధానాలను తెలపాలని, విశాఖ నగరాన్ని ప్రధమ స్దానంలో నిలపాలని ప్రజలకు శాసన సభ్యులు పిలుపునిచ్చారు.


ఈ ప్రచార కార్యక్రమంలో జివియంసి అదనపు కమిషనర్ డా.వి.సన్యాసిరావు, ప్రధానవైద్యాధికారి డా.కె.ఎస్.ఎల్.జి శాస్త్రి, జోనల్ కమిషనర్లు వెంకటేశ్వర్లు, శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.




### అష్టగ్రహ కూటమి తీవ్రతను తగ్గించేందుకు

# శ్రీ శారదాపీఠంలో అతిరుద్ర, లక్షచండీ మహాయాగము

- ఐదు రోజులపాటు యాగమహోత్సవాల నిర్వహణ
- యాగ నిర్వహణకు చురుగ్గా ఏర్పాట్లు
- గ్రహదోష నివారణ, లోకకల్యాణం, ఓజోన్‌పొరకు ఏర్పడే ముప్పు తొలగింపే ధ్యేయం
- యాగపర్యవేక్షకులు శ్రీ శారదా పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి



విశాఖ సిటీః భారతదేశంలో నెలకొన్న అష్టగ్రహ కూటమి వల్ల ఉత్పన్నమయ్యే పెను ప్రమాదాల తీవ్రతను తగ్గించేందుకు విశాఖ శ్రీ శారదాపీఠంలో అతిరుద్ర, లక్షచండీ మహాయాగములు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ అర్చక ట్రైనింగ్ అకాడమీ డైరక్టర్, పీఠం ఆస్థాన పండితుడు శ్రీ కృష్ణ శర్మ పేర్కొన్నారు. శుక్రవారం నుండి మంగళవారం వరకు 5 రోజుల పాటు జరిగే యాగమహోత్సవాలలో రాష్ట్రం నలుమూలల నుంచి సుమారు 300 మంది ఋత్వికులు పాల్గొననున్నట్లు తెలియజేసారు. గురుప్రార్ధన, గణపతి పూజ, పూణ్యాహవాచన, ఋత్విక వరుణ, అగ్నిమధనంతో ప్రారంభమయ్యే ఈ కార్యక్రమం ప్రతీ రోజు ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు మరల మధ్యాహ్నం 3 గంటల నుండి 7 గంటల వరకు నిర్వహిస్తామని తెలియజేసారు. చివరిరోజు అయిన మంగళవారం అనగా 31 వ తేదిన 11 గంటలకు అత్యంత వైభవోపేతంగా పూర్ణాహుతి కార్యక్రమంతో మహాయాగం ముగిస్తామని పేర్కొన్నారు. విశాఖ శ్రీ శారదాపీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామివారి పర్యవేక్షణలో నిర్వహించే ఈ యాగ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు డా టి.సుబ్బరామిరెడ్డి సహా పలువురు ప్రముఖులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు ఈ యాగ నిర్వహణలో పాల్గొంటారని పేర్కొన్నారు. లోకకళ్యాణార్థం, గ్రహ దోష నివారణ, ఓజోన్ పొరకు వాట్టిలుతున్న ముప్పును ఇటువంటి యజ్ఞయాగాదులు ద్వారా తొలగించే భాగమే అని స్పష్టం చేశారు.



### పెన్నా నదీలో
### విశాఖ శ్రీ శారదాపీఠం ఉత్తరాధికారి పుణ్యస్నానం



విశాఖ శ్రీ శారదాపీఠం ఉత్తరాధికారి శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామివారు పెన్నా నదిలో స్నానమాచరించారు. సూర్యగ్రహణం సందర్భంగా గురువారం వేకువజామునే శ్రీ రంగనాథస్వామి ఆలయాన్ని అనుకుని ఉన్న తీరానికి చేరుకున్నారు. తమ పరివారంతో కలిసి పుణ్యస్నానం ఆచరించారు. దండ తర్పణం నిర్వహించిన అనంతరం చండీ పారాయణ చేశారు. గ్రహణ సమయమంతా పెన్నా నదీతీరంలోనే గడిపి జపమాచరించారు. స్వామిజీ పుణ్యస్నానానికి శ్రీ రంగనాథ స్వామి దేవస్థానం అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. గ్రహణ సమయంలో విశాఖపట్నంలో గల విశాఖ శ్రీ శారదాపీఠం అవరణలో గల సకల దేవతామూర్తుల ఆలయాలు కూడా మూసివేశారు. సూర్య, చంద్ర గ్రహణాలు ఏర్పడినప్పుడు ఈ తరహా నియమాలు పాటించటం విశాఖ శ్రీ శారదాపీఠానికి ఆనవాయితీగా వస్తోంది.

## సూర్యగ్రహణాన్ని వీక్షించిన చిన్నారులు మరియు పెద్దలు







విశాఖ సిటీః వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ గత వారం రోజులుగా సూర్యగ్రహణం పైన ఉన్న అపోహలను తొలగిస్తూ ప్రచారం నిర్వహించింది.

ఈ ప్రచారంలో భాగంగా విద్యార్థులకు విశ్వం, గ్రహాలు, సౌరకుటుంబం అంశాలపైన అవగాహన కల్పించింది, అందులో భాగంగా గురువారం ఉదయం నగరంలో అనేక ప్రాంతాలలో 8 గంటల నుంచి వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ ఆర్గనైజర్లు,వాలంటీర్లు ఫిల్టర్స్‌తో సిద్ధంగా ఉండి ప్రతి ఒక్కరికి సూర్య గ్రహణాన్ని చూపించడం జరిగింది.

కూర్మన్నపాలెం, వడ్లపూడి, పెదగంట్యాడ, రామచంద్ర నగర్, పిఠాపురం కాలనీ, అంజి నగర్, లీల సుందరయ్య నగర్, నెహ్రూ నగర్, ఇందిరా గాంధీ కాలనీ, కొత్త సాలిపేట, సున్నపు వీధి, బుక్కా వీధి, కొబ్బరి తోట, బర్మా క్యాంప్, సుభాష్ నగర్ మొదలైన ప్రాంతాలలో సూర్యగ్రహణాన్ని వీక్షించడం జరిగింది.

### మనబడి, నాడు - నేడు క్రింద పాఠశాలల భవనాలు మరమ్మత్తులు, సదుపాయాల కల్పన


# జూన్ లోగా పూర్తి గావించాలి

### ప్రత్యేక అధికారి జె. మురళి



విశాఖపట్నం : 38 నాడు నేడు కార్యక్రమం క్రింద జిల్లాలో 1160 ప్రభుత్వ పాఠశాలల భవనాలకు అవసరమైన మరమ్మత్తులు, సదుపాయాల కల్పన, తదితర పనులను జనవరి 15 నుండి ప్రారంభించి జూన్ 15, 2020 నాటికి పూర్తి గావించాలని నాడు-నేడు కార్యక్రమం ప్రత్యేక అధికారి జె. మురళి అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ తో కలసి పంచాయితీ రాజ్ ఇంజనీర్లు, ఎ.పి. సర్వశిక్ష అభియాన్, ఎ.పి.ఇ.డబ్ల్యూఐసి, పబ్లిక్ హెల్త్, గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీర్లు, విద్యాశాఖ అధికారులతో ఈ విషయమై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని పాఠశాలలన్నింటిలో అవసరమైన మౌళిక వసతులు కల్పించాలని ముఖ్యమంత్రి తెలియజేసినట్లు పేర్కొన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఫర్నిచర్, బ్లాక్ బోర్డులు, శానిటేషన్, తదితర వాటిని నాణ్యతా ప్రమాణాలతో ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి పాఠశాలకు టాయ్ లెట్ విత్ రన్నింగ్ వాటర్, విద్యుత్, ఫర్నిచర్, మేజర్ రిపైర్స్, త్రాగునీరు, కాంపౌండ్ వాల్స్, పాఠశాలంతా పెయింటింగు, ఇంగ్లీష్ ల్యాబ్స్, తదితర పనులను నిర్వహించాలన్నారు. ఈ పనుల నిర్వహణలో తల్లిదండ్రుల కమిటీల సహకారం పొందాలని తెలిపారు. ఇందుకు గాను ఉప విద్యాశాఖాధికారులతో ప్రధానోపాధ్యాయులకు శిక్షణ ఇప్పించాలని పేర్కొన్నారు. ఈ పనులకు అవసరమైన సిమెంటును ఉపాధి హామీ పనులకు తీసుకున్నట్లే ఒక్కో బ్యాగ్ రూ.240/-లకు అందేలా కంపెనీలతో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామన్నారు.

జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ మాట్లాడుతూ వివిధ శాఖల ఇంజనీర్లు పాఠశాలల మరమ్మత్తు పనుల పర్యవేక్షణ, వాటి వివరాల నమోదు, తదితర విషయాలపై ఇంజనీరింగు అసిస్టెంటులకు శిక్షణ యిచ్చి వారి సేవలను వినియోగించుకోవాలన్నారు. జాయింట్ కలెక్టర్ ఎల్. శివ శంకర్ జిల్లాలో ఈ కార్యక్రమాన్ని ప్రతి రోజు పర్యవేక్షిస్తారన్నారని తెలిపారు.. తన వద్దకు వచ్చిన ప్రతి ప్రతిపాదనలకు వెంట వెంటనే మంజూరీలను ఇస్తామన్నారు. ఈ సమావేశంలో ఎపిఎన్ఎస్ఏ, పంచాయితీరాజ్, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్లు, విద్యా శాఖ, తదితర శాఖల అధికార్లు, ఇంజనీర్లు, పాల్గొన్నారు.



### ముఖ్యమంత్రికి
# స్వాగత ఏర్పాట్లు

### వి.విజయసాయిరెడ్డికి వివరిస్తున్న
### విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కే కే రాజు

ఎన్ ఏ డీ కొత్త రోడ్ : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మూడు రాజధానులు ప్రకటించి, విశాఖను ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్గా ప్రకటించిన తరువాత పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడానికి మొదటిసారి విశాఖపట్నం వస్తున్న సందర్భంగా విశాఖపట్నంలో ఉన్న అన్ని నియోజకవర్గాల ప్రజలు స్వచ్ఛందంగా ఘన స్వాగతం పలకడానికి సిద్ధమవుతున్నారు. గురువారం విశాఖ ఎయిర్ పోర్టులో ఆ ఏర్పాట్లను రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డికి వివరిస్తున్న విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కే కే రాజు..

### శ్రీమతి స్మృతి భాటియా
### వరల్డ్ పోటీలకు ఇండియానుంచి ప్రాతినిధ్యం

విశాఖ సిటీః క్రమ శిక్షణ మరియు కఠినమైన కృషితో కూడిన సన్నాహం ప్రతి అంశంలో రాణిస్తాయి. నేను దృఢత్వం (ఫిట్ నెస్) మరియు ఆరోగ్యం, వ్యక్తిత్వం మరియు విశిష్ట ఆచారాలు (మర్యాదలు), నా లక్ష్యం మరియు కల బాలల కొరకు అసోసియేషన్ మరియు సంక్షేమం మరియు నేను విశ్వసించిన మరియు ప్రాతినిధ్యం వహించిన ప్రతి అంశం యొక్క నైపున్యతలు ప్రదర్శించటం అనే నాలుగు అంశాలు పైన ద ష్టి సారించాను అని స్మృతి భాటియా పేర్కొన్నారు.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 K Phone : 2564353, Fax : 0891-2569004 K e-mail: vijayabhanudaily@gmail.com